


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 178 - సోమవారం - 23 ఫిబ్రవరి 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 13 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## కాంగ్రెస్ నగ్న రాజకీయాలు
## దేశానికి తెలుసు

- యూత్ కాంగ్రెస్ షర్ట్ లెస్ నిరసనపై తీవ్రస్థాయిలో స్పందించిన ప్రధాని మోదీ
- ఏఐ సదస్సులో కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసిందని విమర్శ
- విదేశీ అతిథుల ముందు దేశం పరువు తీశారని ఫైర్
- కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమి భాగస్వాములకు మోదీ ధన్యవాదాలు

**మీరట్ (మనసులో మాట):** ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోనే అత్యంత పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ సైద్ధాంతికంగా

మిగతా 2

## అమరావతిలో టెక్నాలజీ ప్రజాస్వామ్యీకరణే
# లక్ష్యం

మిగతా 2

## భారత్‌నెట్‌తో ప్రతి గ్రామానికి హైస్పీడ్ ఇంటర్నెట్

ఆంధ్రప్రదేశ్‌తో కేంద్రం కీలక ఒప్పందం





## బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

- తెలుగు రాష్ట్రాల్లో బహుజనుల ఐక్యత చారిత్రక అవసరం
- మార్చి 31లోగా 5 డిమాండ్లు పరిష్కరించకుంటే ఏప్రిల్‌లో ఆమరణ నిరాహార దీక్ష
- దోపిడీ పార్టీల బానిసత్వం నుండి బీసీ వర్గాలు బయటపడాలి
- వంగవీటి రంగా బ్రతికుంటే ఈ రెండు దోపిడి పార్టీలను బంగాళాఖాతంలో పడేసేవాడు
- వంగవీటి రంగాను చంపిన వారికే కాపులు మద్దతు ఇవ్వడం శోచనీయం
- యువతను డ్రగ్స్ కు బానిసలను చేస్తున్నారు
- బానిసత్వం కావాలో అధికారం కావాలో బీసీ లు తేల్చుకోవాల్సిన సమయం ఇదే
- బీసీ చట్టం తక్షణమే అమలు చేసి, సీఎం చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- కార్పోరేషన్ పదవులు కాదు నిధులు మంజూరు చేయాలి
- అధికారానికి దూరంగా ఉన్న కులాల వారంతా కలిసి రావాలి
- దోపిడీ పార్టీలను తరిమికొట్టి రాజ్యాధికారం సాధిద్దాం
- సభను జరగనీయకుండా అనేక కుట్రలు కుతంత్రాలు చేశారు
- అడుగడుగునా బీసీ లను అడ్డుకున్నారు
- రాయబారాలు చేశారు .. ఎప్పటికీ ఎవరికి తలవంచను
- డబ్బుకో... పదవులకో అమ్ముడు పోయేవాడు కాదు రామచంద్ర యాదవ్
- నాటి వైసీపీ అయినా నేటి టీడీపీ కూటమి అయినా బీసీ లకు అన్యాయమే చేశారు
- ఊపిరి ఉన్నంతవరకు బీసీ రాజ్యాధికారం కోసం పోరాడుతాను
- బీసీ సింహ గర్జనలో గర్జించిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్
- సభ విజయవంతం, భారీగా తరలివచ్చిన బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

మిగతా 2



# టెక్నాలజీ పెరిగినా హ్యూమన్ టచ్‌కు సాటిలేదు



- గ్రామీణ డాక్ సేవకులపై సీఎం చంద్రబాబు ప్రశంసలు
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని

**గుంటూరు (మనసులో మాట):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, గ్రామీణ ప్రాంతాల్లో మానవతా స్పర్శతో సేవలు అందించే 'గ్రామీణ డాక్ సేవకుల'కు ప్రత్యామ్నాయం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరులో నిర్వహించిన గ్రామీణ డాక్ సేవకుల సమ్మేళనంలో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసానిలతో కలిసి ఆయన పాల్గొన్నారు.

మిగతా 2

## టీ20 ప్రపంచకప్‌లో
# భారత్‌కు భారీ షాక్

- 76 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం



**అహ్మదాబాద్:** టీ20 ప్రపంచకప్ 2026 సూపర్ 8 పోరులో టీమిండియాకు ఘోర పరాజయం ఎదురైంది. ఆదివారం నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 76 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, సఫారీ బౌలర్ల ధాటికి 18.5 ఓవర్లలో కేవలం 111 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బ్యాటర్లలో శివమ్ దూబే (42) ఒక్కడే ఒంటరి పోరాటం చేయగా, మిగిలిన కీలక ఆటగాళ్లు విఫలమయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్ మార్కో యాన్సెన్ 4 వికెట్లతో భారత్ వెన్ను విరిచాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఆరంభంలో బుమ్రా (3/15) ధాటికి 20 పరుగులకే 3 వికెట్లు కోల్పోయినా, డేవిడ్ మిల్లర్ (63), డెవాల్డ్ బ్రెవిస్ (45), ట్రిస్టన్ స్టబ్స్ (44 నాటౌట్) అద్భుతంగా రాణించి జట్టుకు భారీ స్కోరు అందించారు. భారత్ తన తదుపరి మ్యాచ్‌ను ఈ నెల 26న చెన్నైలో జింబాబ్వేతో ఆడనుంది.



## భారత నావికాదళంలోకి
# ఐఎన్ఎస్ అరిదమన్

### శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించే అణు అస్త్రం

**విశాఖపట్నం (మనసులో మాట):** భారత అమ్ములపొదిలోకి మరో శక్తిమంతమైన అస్త్రం చేరనుంది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన మూడో అణు బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి 'ఐఎన్ఎస్ అరిదమన్' (ఎస్4) ఈ ఏడాది ఏప్రిల్ లేదా మే నెలలో నావికాదళంలో చేరడానికి సిద్ధమైంది. ప్రస్తుతం ఇది సముద్ర పరీక్షల తుది దశలో ఉందని రక్షణ వర్గాలు వెల్లడించాయి.

**అరిహంత్, అరిఘాత్ కంటే శక్తిమంతం...**

విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో నిర్మించిన ఈ జలాంతర్గామి, గతంలో ఉన్న ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్ (6,000 టన్నులు) కంటే పెద్దది. 7,000 టన్నుల బరువున్న అరిదమన్, క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యంలోనూ ముందంజలో ఉంది. పాత నౌకల్లో కేవలం నాలుగు లాంచ్ ట్యూబ్‌లు ఉండగా, అరిదమన్‌లో వీటి సంఖ్యను ఎనిమిదికి పెంచారు.

మిగతా 2

## నీటి హక్కులపై
# రాజీ లేదు

### తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడే ప్రసక్తే లేదన్న సీఎం రేవంత్ రెడ్డి

- నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన



2లో

## 20 సార్లు తప్పించుకున్న
# ఉగ్రవాది సైఫుల్లా హతం



**జమ్మూ కాశ్మీర్:** కిష్టవాడ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మట్టుబెట్టబడ్డారు. వీరిలో జైష్-ఎ-మహమ్మద్ సంస్థకు చెందిన అగ్రశ్రేణి కమాండర్ సైఫుల్లా ఉన్నాడు. గతంలో సుమారు 20 సార్లు భద్రతా దళాల కళ్లుగప్పి తప్పించుకున్న ఇతడిని, 'ఆపరేషన్ త్రాషి-1' ద్వారా సైన్యం, పోలీసులు సంయుక్తంగా మట్టుబెట్టారు. ఘటనా స్థలం నుండి రెండు ఏకే-47 తుపాకులు, భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనేక ఉగ్రదాడుల్లో నిందితుడైన సైఫుల్లా మరణంతో దోడా-కిష్టవాడ్ ప్రాంతంలో ఉగ్రవాదానికి గట్టి దెబ్బ తగిలిందని అధికారులు వెల్లడించారు. ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# టెక్నాలజీ పెరిగినా హ్యూమన్ టచ్‌కు సాటిలేదు




మొదటి పేజీ తరువాయి...

**డాక్ సేవకులకు ఎలక్ట్రిక్ సైకిళ్లు ఇవ్వండి: కేంద్రానికి విజ్ఞప్తి..**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని 17,000 మంది గ్రామీణ డాక్ సేవకుల పనిభారాన్ని తగ్గించేందుకు వారికి ఎలక్ట్రిక్ సైకిళ్లను అందించాలని కేంద్ర మంత్రి సింధియాను కోరారు. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా, డాక్ సేవకులు మరింత వేగంగా, ఉత్సాహంగా సేవలు అందించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సేవలను కూడా వీరి ద్వారానే ప్రజలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు.

**కేంద్ర మంత్రులపై ప్రశంసల జల్లు..**

కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సమర్థతను చంద్రబాబు కొనియాడారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో చదివిన సింధియా, అత్యంత






నిరాడంబరంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. సింధియా కుటుంబానికి ఆంధ్రప్రదేశ్‌తో, ముఖ్యంగా విశాఖపట్నంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే, డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని వంటి మేధావులు రాజకీయాల్లోకి రావడం దేశానికి గర్వకారణమని, ఒక వైద్యుడిగా, ఐటీ నిపుణుడిగా ఆయన సేవలు అభినందనీయమని అన్నారు.

**అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్..**

రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' వల్ల అభివృద్ధి వేగంగా జరుగుతోందని సీఎం తెలిపారు.

**అమరావతి:** గతంలో నిర్లక్ష్యానికి గురైన అమరావతిని ప్రపంచస్థాయి ప్రజా రాజధానిగా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు.




పోలవరం: 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్:లి కేంద్ర సహకారంతో స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నామని, ఈ నెలలో ప్లాంట్ రూ. 54 కోట్ల లాభాన్ని గడించిందని వెల్లడించారు.

**వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర**

2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా నిలపాలన్న ప్రధాని మోదీ లక్ష్యంలో డాక్ సేవకులు వెన్నెముకగా నిలవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను సామాన్యుడి దరి చేర్చడంలో పోస్టల్ ఉద్యోగుల పాత్ర చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.



## పెండ్లి కుమారునిగా నరసింహ స్వామి

**మంగళగిరి (మనసులో మాట):** మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజైన ఆదివారం శ్రీవారి పెండ్లి కుమారుని ఉత్సవంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున స్వామివారి తీర్థ బిందె తీసుకురావడం, పాతఃకాల అర్చన, వైఖానస ఆగమం యుక్తంగా విష్వక్షణ ఆరాధన, అష్టదిక్పాలక అర్చన, నవ కలశ ఆరాధన, పంచామృత స్నపన, విశేష అలంకరణ, స్వామి వారు, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలను చేయుట. తీర్థ గోష్టి పూజలు జరిగాయి. దేవస్థాన ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ స్వామి వార్లను దర్శించుకున్నారు. దీంతో దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థానం సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్, ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

## అమరావతిలో టెక్నాలజీ ప్రజాస్వామ్యీకరణే లక్ష్యం



మొదటి పేజీ తరువాయి... అమరావతి: దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడికి టెక్నాలజీని చేరువ చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వేగంగా ముందడుగులు వేస్తోంది.. 140 కోట్ల మంది భారతీయులను 'గ్లోబల్ విలేజ్'తో అనుసంధానం చేయాలన్న సంకల్పంతో టెలికాం రంగంలో చారిత్రాత్మక మార్పులు తీసుకొస్తున్నట్టు కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతి రాధిత్య సింధియా వెల్లడించారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్‌తో భారత్‌నెట్ ప్రాజెక్టు అమలుకు కీలక అవగాహన ఒప్పందం కుదిరింది.

టెక్నాలజీ వల్ల వ్యక్తిగత ప్రతిభ, ఆశయాలు ప్రపంచానికి చేరే అవకాశం ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ప్రపంచంతో కనెక్ట్ అయ్యే సామర్థ్యాన్ని కమ్యూనికేషన్ రంగం కల్పిస్తోందని తెలిపారు. మొబైల్, ఆప్టికల్ ఫైబర్, శాటిలైట్ వంటి పలు మార్గాల్లో కనెక్టివిటీని అందించడమే తమ బాధ్యతని స్పష్టం చేశారు.

గత 11 ఏళ్లలో భారతదేశం టెలికాం రంగంలో అసాధారణ పురోగతి సాధించిందని ఆయన అన్నారు. 5+ రోల్‌అవుట్‌ను కేవలం 22 నెలల్లో పూర్తి చేసి ప్రపంచంలోనే వేగవంతమైన దేశంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం దేశంలో 40 కోట్ల మంది 5+ వినియోగదారులు ఉన్నారని, 2030 నాటికి ఈ సంఖ్య 100 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. 2014లో 1+దీ డేటా ధర రూ.287గా ఉండగా, ఇప్పుడు కేవలం కొన్ని సెంట్లకే అందుబాటులో ఉందని, ఇది ప్రపంచ సగటుతో పోలిస్తే చాలా తక్కువని వివరించారు.

ఈ ప్రయాణంలో కీలకమైన ప్రాజెక్ట్‌గా భారత్‌నెట్‌ను మంత్రి పేర్కొన్నారు. రూ.1.59 లక్షల కోట్ల వ్యయంతో ప్రతి గ్రామానికి ఆప్టికల్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ అందించడమే దీని లక్ష్యమని చెప్పారు. ఇప్పటికే లక్షలాది గ్రామ పంచాయతీలను కనెక్ట్ చేయగా, కొత్త సాంకేతికతతో మరింత విశ్వసనీయంగా మార్చుతున్నామని తెలిపారు. లీనియర్ టాపాలజీ నుంచి రింగ్ టాపాలజీకి మారడం వల్ల కేబుల్ కట్ అయినా కనెక్టివిటీ కొనసాగుతుందని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌తో కుదిరిన ఎంఓయూ ప్రకారం రాష్ట్రంలో సుమారు రూ.2,400 కోట్లతో భారత్‌నెట్ ప్రాజెక్ట్ అమలు కానుంది. ఇందులో క్యాపెక్స్‌తో పాటు 10 ఏళ్ల పాటు నిర్వహణ వ్యయం కూడా ఉంటుందని మంత్రి చెప్పారు. టెక్నాలజీ ఆవిష్కరణల్లో ముందుండే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని, ప్రపంచ పెట్టుబడిదారులు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనున్నాయని తెలిపారు.

98 శాతం నెట్‌వర్క్ అప్‌టైమ్ లక్ష్యంగా భారత్‌నెట్‌ను అమలు చేస్తామని, ప్రతి పౌరుడికి విశ్వసనీయ ఇంటర్నెట్ సేవ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దేశాభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి పని చేస్తాయని, టెక్నాలజీ ప్రజాస్వామ్యీకరణలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...**అమరావతి :** బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా, బహుజనుల ఐక్యతే ఊపిరిగా బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ సమరశంఖం పూరించారు. ఆదివారం నిర్వహించిన 'బీసీ సింహ గర్జన' సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగిస్తూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై నిప్పులు చెరిగారు. బీసీలను అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని, 'ఖబడ్దార్' అంటూ హెచ్చరించారు. పాలకుల కుట్రలను వివరిస్తూ బీసీ ల పేరు చెప్పి, బీసీలకు అన్యాయం చేస్తున్న దోపిడీ పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా బీసీలను అన్ని పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయి కానీ, పాలనలో వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదు. బీసీలు కేవలం రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా మాత్రమే పరిమితం కాకూడదని బోడె రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. జనాభాలో సింహభాగం ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో తగిన వాటా దక్కాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బీసీలు, అధికారానికి దూరంగా ఉన్న బహుజనులు అంతా ఐక్యమవ్వాల్సిన చారిత్రక అవసరాన్ని ఆయన వివరించారు. ఐక్యత తోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఈ పోరాటంలో నేను ముందుంటానని భరోసానిచ్చారు.

**మార్చి 31 వరకు డెడ్ లైన్.. లేదంటే ఆమరణ దీక్ష**

బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందు 5 ప్రధాన డిమాండ్లను రామచంద్ర యాదవ్ ఉంచారు. బీసీ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, కార్పొరేషన్లకు కేవలం పదవులు ఇవ్వడం కాకుండా భారీగా నిధులు మంజూరు చేయాలని, 44 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు ఇవ్వాలని, రాజధాని అమరావతి లో 1000 ఎకరాలు కేటాయించాలని..కోరారు. మార్చి 31లోగా ఈ ఐదు డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ నెలలో తాను ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని స్పష్టం చేశారు. తదుపరి జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. డిమాండ్లు పరిష్కరిస్తేనే చర్చలకు వస్తానని, పాలకులు బ్రతిమాలితేనో .. బెదిరిస్తేనో భయపడే పరిస్తితి లేదని తేల్చి చెప్పారు.

**దోపిడీ పార్టీలను తరిమికొడదాం..**

గతంలోని వైసీపీ ప్రభుత్వం అయినా, నేటి టీడీపీ కూటమి ప్రభుత్వం అయినా బీసీలకు అన్యాయం చేయడంలో రెండూ ఒకటేనని ఆయన విమర్శించారు. "బహుజనులు దోపిడీ పార్టీల బానిసత్వం నుండి బయటపడాలి. మనకు బానిసత్వం కావాలో.. అధికారం కావాలో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది" అని పిలుపునిచ్చారు. యువతను డ్రగ్స్ కు బానిసలు చేస్తూ వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా భవిష్యత్తులో యువత ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించకుండా కుట్రకు పాల్పడుతున్నారని, కావున యువతరాన్ని తల్లిదండ్రులే రక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

**వంగవీటి రంగా ప్రస్తావన.. కాపులకు సూచన..**

దివంగత నేత వంగవీటి రంగా బ్రతికుంటే ఈ రెండు దోపిడీ పార్టీలను బంగాళాఖాతంలో పడేసేవారని రామచంద్ర యాదవ్ అన్నారు. అన్యాయంగా రంగాను హత్య చేసిన పార్టీలకే కాపు సామాజిక వర్గం మద్దతు ఇవ్వడం అత్యంత శోచనీయమని వ్యాఖ్యానించారు.

**బీసీల సంక్షేమం కోసం 5 ప్రధాన అజెండాలు :**

**1. బీసీ రక్షణ చట్టం అమలు :**

బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి మరియు వారికి సామాజిక భద్రత కల్పించడానికి తక్షణమే 'బీసీ రక్షణ చట్టాన్ని' తీసుకురావాలని పార్టీ డిమాండ్ చేసింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే బీసీలకు కూడా ప్రత్యేక రక్షణ కవచం ఉండాలని స్పష్టం చేసింది.

**2. రాజధానిలో 1000 ఎకరాల భూమి కేటాయింపు**

రాజధాని ప్రాంత అభివృద్ధిలో బీసీల భాగస్వామ్యం ఉండాలని, అక్కడ బీసీ సామాజిక వర్గాల కోసం 1000 ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేసింది. ఈ భూమిని బీసీ భవనాలు, విద్యాసంస్థలు మరియు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి ఉపయోగించాలని కోరింది.

**3. బీసీ కార్పొరేషన్లకు భారీగా నిధులు :**

ప్రస్తుతం నామమాత్రంగా ఉన్న బీసీ కులాల కార్పొరేషన్లకు జీవం పోయాలని, వాటికి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసింది. నిధుల లేమితో ఆగిపోయిన స్వయం ఉపాధి పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని కోరింది.

**4. సమగ్ర కుల గణన**

బీసీల జనాభా ప్రాతిపదికన పథకాలు మరియు నిధులు అందాలంటే 'సమగ్ర కుల గణన' అనివార్యమని బీసీవై పార్టీ పేర్కొంది. శాస్త్రీయంగా కుల గణన చేపట్టినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని నొక్కి చెప్పింది.

**5. 44శాతం రిజర్వేషన్ల డిమాండ్**

బీసీల జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగాల్లోనే కాకుండా, స్థానిక సంస్థలు మరియు చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పార్టీ డిమాండ్ చేసింది. రాజకీయంగా బీసీలు ఎదిగినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు

అధికారానికి దూరంగా ఉన్న అన్ని కులాలు ఏకమై రాజ్యాధికారం సాధించాలని కోరారు.

**కుట్రలను ఛేదించి ముందుకు..**

ఈ సభను అడ్డుకోవడానికి అడుగడుగునా అనేక కుట్రలు, కుతంత్రాలు చేశారని, రాయబారాలు పంపారని ఆయన వెల్లడించారు. గౌరవ హైకోర్టు ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరాన్ని ప్రస్తుత పాలకులు కల్పించారని అవేదన వ్యక్తం చేశారు. "నేను డబ్బుకో, పదవులకో అమ్ముడుపోయే వాడిని కాదు. ఎవరికీ తలవంచను. నా ఊపిరి ఉన్నంతవరకు బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుతూనే ఉంటాను" అని ధీమా వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని బీసీలు, బహుజనులు ఐక్యం కావాలని, ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సభకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## భారత నావికాదళంలోకి ఐఎన్ఎస్ అరిదమన్

మొదటి పేజీ తరువాయి...

**క్షిపణి సామర్థ్యం:-** కే-15 సాగరిక:లి 750 కి.మీ. పరిధి గల 24 క్షిపణులను మోసుకెళ్లగలదు.

కే-4 క్షిపణి: 3,500 కి.మీ. పరిధి గల 8 క్షిపణులను ప్రయోగించవచ్చు.

భవిష్యత్తులో రానున్న 6,000 కి.మీ. పరిధి గల లికే-5లి క్షిపణులను కూడా ప్రయోగించేలా దీనిని రూపొందించారు.

**శత్రువులకు చిక్కని 'స్టెల్త్' టెక్నాలజీ**

అరిదమన్‌లో అమర్చిన 83 మెగావాట్ల రియాక్టర్ అత్యంత తక్కువ శబ్దాన్ని ఉత్పత్తి చేస్తుంది. దీనికి తోడు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'ఉషస్', 'పంచేంద్రియ' వంటి అత్యాధునిక సోనార్ వ్యవస్థల వల్ల సముద్ర గర్భంలో శత్రువుల కంటపడకుండా అత్యంత రహస్యంగా ప్రయాణించగలదు. ఇది నీటి అడుగున గంటకు 24 నాట్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంది.

**భారత అణు త్రివిధ దళాలకు వెన్నెముక..**

అరిదమన్ చేరికతో భారత వ్యూహాత్మక దళాల కమాండ్ పరిధిలోకి మూడు అణు జలాంతర్గాములు వస్తాయి. దీనివల్ల కనీసం ఒక అణు జలాంతర్గామి ఎల్లప్పుడూ సముద్రంలో పహారా కాస్తూ, శత్రువుల నుంచి ముప్పు ఎదురైతే వెంటనే ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉంటుంది. విశాఖపట్నం సమీపంలోని అత్యంత భద్రత కలిగిన 'ప్రాజెక్ట్ వర్ష' నావికా స్థావరంలో దీనిని మోహరించనున్నారు. ఈ పరిణామం సముద్ర జలాల్లో భారత ఆధిపత్యాన్ని చాటడమే కాకుండా, చైనా, పాకిస్థాన్ వంటి పొరుగు దేశాలకు గట్టి హెచ్చరికగా మారుతుందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## నీటి హక్కులపై రాజీ లేదు



మొదటి పేజీ తరువాయి...

**ములుగు (మనసులో మాట):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.

ఆదివారం ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నగ్న రాజకీయాలు దేశానికి తెలుసు

మొదటి పేజీ తరువాయి... దివాలా తీసిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని ఆదివారం మీరట్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో విమర్శించారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ ఘటనపై మోదీ స్పందిస్తూ, "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రజలు కష్టపడుతుంటే, దేశ ప్రగతిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సదస్సును భారత్ నిర్వహించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. కానీ కాంగ్రెస్ ఈ ప్రపంచ వేదికను తమ నీచ, నగ్న రాజకీయాలకు వాడుకుంది" అని అన్నారు. "విదేశీ అతిథుల ముందు కాంగ్రెస్ నేతలు నగ్నంగా నిలబడ్డారు. అసలు మీ నగ్నత్వం దేశానికి ఇప్పటికే తెలుసు, మళ్లీ కొత్తగా బట్టలు విప్పాల్సిన అవసరం ఏముంది?" అని ప్రధాని ప్రశ్నించారు. సొంత దేశం పరువు తీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. తనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు తన సమాధి తవ్వాలని చూడటం, తన తల్లిని దూషించడం వంటివి చేస్తున్నారని, అయితే దేశ ప్రతిష్ఠకు సంబంధించిన కార్యక్రమంలో ఇలా ప్రవర్తించడం హద్దులు మీరడమేనని అన్నారు. దేశం పరువు తీసిన వారిని విమర్శించాల్సింది పోయి, కాంగ్రెస్ అగ్రనేతలు ఆ నిరసనకారులను ప్రశంసించడం దురదృష్టకరమని మోదీ వ్యాఖ్యానించారు. అయితే, ఈ ఘటనపై కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 23 ఫిబ్రవరి 2026




# నీలంపేటలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

## • పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 22, ( మనసులో మాట)** : మండలంలోని నీలంపేటలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామానికి చేరుకున్న స్పీకర్ కు మహిళలు, యువత ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత, రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే తనను పిలిపించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి, అతి చిన్న వయసులోనే మంత్రిగా అవకాశం కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. కేజీ బియ్యం రెండు రూపాయల పథకం, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపన ద్వారా మహిళా విద్యకు ఆయన పెద్దపీట వేశారని తెలిపారు. అనంతరం గ్రామ అభివృద్ధిపై స్పందిస్తూ.. గత ఏడాది నీలంపేట అభివృద్ధి కోసం 41 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేశానని, అందులో రోడ్ల పనులు పూర్తయ్యాయని, స్మశాన వాటిక పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఈ ఏడాది మరో 6 రోడ్ల నిర్మాణానికి 30 లక్షల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. త్వరలోనే డిగ్రీ కాలేజీ రోడ్డు నుండి గ్రామ వరకు మిగిలిన రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ టిడిపి నాయకులు బోలెం శ్రీనివాస్, వెంకినాయుడు, జెడ్ పిటిసి రమణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకట రమణ, శ్రీ రంగస్వామి, బోలెం రాంప్రసాద్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అనకాపల్లి లో ఘనంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

### ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత



**అనకాపల్లి, ఫిబ్రవరి 22 (మనసు లో మాట):** అనకాపల్లి లో ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం శంకుస్థాపన (భూమి పూజ) కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు , ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులు గా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , ప్రభుత్వ విప్, ఉత్తరాంధ్ర పట్టబద్ధుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు , ఎమ్మెల్యే బండారు స త్య నా రా య ం ణ మ ం ూ ర్తి , నియోజకవర్గం టిడిపి ఇంచార్జి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు , మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జీలు ప్రగడ నాగేశ్వరరావు, గండి బాబ్జి , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు పివిజి కుమార్, మళ్ళ సురేంద్ర, ఉమ్మడి విశాఖ డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, చింతకాయల రాజేష్, దాడి రత్నాకర్, కార్పొరేటర్ మాదంశెట్టి నీలబాబు, పైలా ప్రసాద్, పరిశీలకులు బోండా జగన్, గంటా నూకరాజు, పార్లమెంట్ కార్యవర్గం సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు జిల్లాలో వివిధ హోదాల్లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**రావికమతం ఫిబ్రవరి 22( మనసులో మాట):** మండలంలో మరుపాక నుంచి రావికమతం వెళ్లే రహదారి కారు రోడ్డుగా అభివృద్ధి పనులకు ఆదివారం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు భూమి పూజ చేశారు. రావికమతం నుంచి మరుపాక వెళ్లేందుకు నాగన్నపాలెం మీదుగా దగ్గర దారి ఉన్నప్పటికీ కచ్చా రహదారి కావడంతో దాసరి పాలెం మీదుగా రావికంతో చేరుకుంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి మరుపాక గ్రామస్తులు తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన మరుపాక నుంచి నాగన్నపాలెం మీదుగా రావికమతం వెళ్లే రహదారి తారు రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొండ్ 96 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోమటి శంకర్రావు, ఎంపీటీసీ ముచ్చా సూర్యనారాయణ , జెర్రిపోతుల రాంబాబు గొర్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## కాలిపోయిన సరుగుడు తోట

**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 22 (మనసులో మాట);** మండలంలోని విజయరామరాజుపేట గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎకరా విస్తీర్ణంలోని సరుగుడు తోట దగ్ధమయ్యింధి. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన పినపోలు తాతారావుకు చెందిన సరుగుడు తోట దగ్ధం కావటంతో సుమారు 5 లక్షల రూపాయలు ఆస్థి నస్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే చోడవరం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు,





## ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలియజేసిన అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**అరకులోయ, ఫిబ్రవరి 22 (మనసులో మాట):** రాష్ట్ర వ్యాప్తంగా నేటి( సోమవారం)నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నా విద్యార్థిని,విద్యార్థులకు అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. ఈ సందర్భంగా అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పరీక్షలు మీ భవిష్యత్తుకు బంగారు బాటలు అని అన్నారు. విద్యార్థి విద్యార్థినులు ఎటువంటి మానసిక ఒత్తిడిలేకుండా పరీక్షలు రాసిమంచిమార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు.

## చింతకాయలు విజయ్ కు రాజ్యసభలో స్థానం కల్పించాలి

### సీఎం చంద్రబాబుకు మునగపాక మండల టిడిపి నేతలు విజ్ఞప్తి



**మునగపాక, ఫిబ్రవరి 22, మనసులో మాట..** ఆంధ్రప్రదేశ్లో త్వరలో జరగనున్న రాజ్యసభ కు కాళీ అయ్యే స్థానాల్లో చింతకాయల విజయ్ కు అవకాశం కల్పించాలని మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, మరియు మండల టిడిపి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం నేతలపై అనుచితంగా వ్యవహరిస్తూ లేనిపోని కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేసి సమయంలో తెలుగుదేశం పార్టీలో ఐటీడీపీ నే స్థాపించి చింతకాయల విజయ్ వైసిపి ప్రభుత్వంపై పోరాటం చేసి యువతకు ధైర్య సాహసాలు కల్పించారని, తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావ నుండి విశేషంగా సేవలందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల విజయ్ కు తప్పక యువత కోటాలో ఆయనకు రాజ్యసభ లో అవకాశం కల్పించాలని విజయ్ కోరారు. విజయ్ కు అవకాశం కల్పించడం వలన రాష్ట్రవ్యాప్తంగా యువతలో ఉత్తేజం నింపినట్లు అవుతుందని విజయ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## మార్చి 8 న శ్రీ నూకాంబిక అమ్మవారి కలశ స్థాపన

### కొత్త అమావాస్య జాతర ను వైభవంగా నిర్వహిస్తాం - అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ





**అనకాపల్లి, ఫిబ్రవరి 22 (మనసు లో మాట):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి కలశ స్థాపన మహోత్సవం మార్చి 8 న అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీమంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వెల్లడించారు. ఆదివారం అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు అమ్మవారి కొత్త అమావాస్య జాతర మార్చి 17 న, కొత్త అమావాస్య మార్చి 18 న జరగనున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా ముందుగా అమ్మవారి కలశ స్థాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ పునర్నిర్మాణ పనులు 2022 లో మొదలై ఇప్పటికీ పూర్తయ్యాయని దాదాపు నాలుగేళ్ల సమయం పట్టిందని తెలిపారు. ఇంకా కొన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. ఈ ఏడాది కొత్త అమావాస్య కు అమ్మవారి మూల విరాట్ దర్శనం భక్తులకు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది అమ్మవారి కొత్త అమావాస్య జాతరను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాలతో ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని చెప్పారు. ప్రజల సహకారంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతరను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. కాగా ఈ ఏడాది కూడా అదే తరహాలో జాతర నిర్వహణ ఉంటుందని స్పష్టం చేశారు. జాతర కార్యక్రమంలో భాగంగా ముందుగా మార్చి 5 న పడిష కలశాల కార్యక్రమం ఉంటుందన్నారు. మార్చి 6, 7 తేదీల్లో చండీ హోమం, ఇతర హోమ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 8 న పూర్ణాహుతితో అమ్మవారి కలశ ప్రతిష్ట స్థాపన కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలను ఆహ్వానించినట్లు కొణతాల వెల్లడించారు. కాగా ఈ కలశ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఆలయ పూర్వవైభవానికి తమ తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు గర్భాలయ ప్రాంగణం మొత్తం అభివృద్ధి చేయటం జరిగిందని తెలిపారు. ప్రాంగణం చుట్టూ కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. చుట్టూ కాంపౌండ్ వాల్, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉందని కొణతాల వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు చెప్పారు. ప్రభుత్వ నివేదిక రాగానే ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. అనంతరం అమ్మవారి దేవస్థానం పునప్రతిష్ట, రాజగోపుర ప్రతిష్ట, మహా సంప్రోక్షణం మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆయన తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అమ్మవారి శోభా రథయాత్రను ఆలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ వై. శ్రీధర్, పాలకవర్గ సభ్యులు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా ఆలయ నిర్మాణం పనులను పర్యవేక్షించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం ఫిబ్రవరి 22 (మనసులో మాట)** : స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులను శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, ఎలక్ట్రిషన్ కు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అమ్మవారి నూతన విగ్రహ తయారీ పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయు ఎలక్ట్రికల్, రంగులు, డ్రైనేజి పనులు దగ్గర ఉండి పూర్తి చేయాలని ఆలయ కమిటీని ఆదేశించారు. ఈ లోపు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అక్కడ నుండి మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి ఆలయ పనులు పర్యవేక్షించారు ఆలయాన్ని రంగుల తో విద్యుత్ దీపాలతో అమ్మవారి పండగకు రెడీ చేయాలని సూచించారు ఇప్పటికే ఆలయానికి రంగులు వేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నూకంబిక ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కుశర్లపూడి పెద్దింటమ్మ తల్లి పండుగ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్‌రాజు



**రోలుగుంట మనసులో మాట ఫిబ్రవరి 22..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కుసర్లపూడి పెద్దమ్మ తల్లి పండుగకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెద్దింటమ్మ తల్లి పండుగ గోడ పత్రికను కుశర్లపూడి గ్రామ పెద్దలు పెద్దింటమ్మ తల్లి ఉత్సవ కమిటీ చైర్మన్ కిల్లాడ అప్పల సీతయ్య నాయుడు, సబ్బవరపు పెద్ది నాయుడు, గొల్లు రమణ, గొల్లు గోవింద, గొల్లు నారాయణరావు, గొల్లు రాంబాబు, సమక్షంలో వాల్ పస్టర్ను పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. కుసర్లపూడి గ్రామంలో ఆరాధ్య దేవత పెద్దింటమ్మ తల్లి మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఫిబ్రవరి 27నుంచి మార్చి 3 వరకు సాగనున్న ఈ పండుగ వాల్ పోస్టర్‌ను పార్టీలకతీతంగా చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఉత్సవం గ్రామస్తుల ఆరాధనకు కేంద్రంగా నిలిచి, మండలంలోనే ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. పెద్దింటమ్మ తల్లి మహిమగల దేవతగా కుసర్లపూడి గ్రామస్తులకు అపార నమ్మకం. ఈ పండుగలో సాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలతో పాటు డాన్స్ బేబీ డాన్సులు, తప్పిడుగుల్లు, స్టేజీ ప్రోగ్రామ్‌లు, సాంఘిక నాటకాలు మొదలైనవి ఆకట్టుకుంటాయి. ఈ అద్భుతోపేత వైభవాన్ని ప్రత్యేకంగా పంచుకోవాలని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, మరియు మల్లు నాయుడు ను కలిసి గ్రామస్తులు ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచాడ చంద్ర, పెద్దింట్లమ్మ తల్లి ఉత్సవ కమిటీ చైర్మన్ కిల్లాడ అప్పల సీతయ్య నాయుడు, సర్పంచ్ మద్దు అప్పలనాయుడు,గొల్లు రమణ,గొల్లు గోవింద సబ్బవరపు పెద్ది నాయుడు,గొల్లు నారాయణరావు, గొల్లి రాంబాబు,కుసర్లపూడి కూటమి నాయకులు గ్రామ , పెద్దలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ కలిసి ఎమ్మెల్యేను ఘనంగా ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి, మహోత్సవ వైభవాన్ని అన్ని ప్రాంతాలకు తెలియజేశారు.



## తాగునీటి ఎద్దడి నివారణకు క్రాష్ ప్రోగ్రాం

**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 22:**చేస్తున్నారు' వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు కోటవురట్ల మండలంలో క్రాష్ ప్రోగ్రాం చేపట్టినట్లు =ఔొ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. 45 రోజులు పాటు ఈ ప్రోగ్రాం కొనసాగుతుందన్నారు. మండలంలో 495 హ్యాండ్ బోర్లు ఉన్నాయన్నారు. ఎక్కడైనా బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. బోర్ మెకానిక్ లు రోజు రెండు, మూడు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. మరమ్మతులకు గురైన బోర్లకు 24 గంటల్లో రిపేర్లు చేస్తున్నారన్నారు. ఈనెల 23వ తేదీ నుంచి ఆటోలో పరికరాలతో గ్రామాల్లో పర్యటించడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామన్నారు అలాగే 45 మంచినీటి పథకాలు ఉన్నాయన్నారు. ఇవి సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో పలు గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ కింద పనులు జరుగుతున్నాయన్నారు. దీనికి సంబంధించి పనులు పూర్తి కాకపోయినా వేసిన మోటార్ బోర్లతో తాగునీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నామన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కొబ్బరి చెట్టుపై నుంచి జారిపడి యువకుడు మృతి

### మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు



**మునగపాక, ఫిబ్రవరి 22, మనసులో మాట..** మునగపాక మండలానికి చెందిన బొందలు పెంట జగన్నాధ రావు కుమారుడు బొందల మురళి తేదీ 21-02-2026 రాత్రి తన స్నేహితులతో కలిసి ఒక వివాహ వేడుక కి హాజరై తిరిగి రాత్రి 1.30 నాగులపల్లి గ్రామంలో మరుసటి రోజు జరగబోయే ఫంక్షన్ కి ఏర్పాట్లు చేస్తూ , రాత్రి సుమారు 1.40 గంటలకు తెలిసిన వారి కొబ్బరి తోటలో చెట్టెక్కి కొబ్బరికాయలు తీసే సమయంలో ప్రమాదవు సాత్తు జారి పడిన ఘటన జరిగింది. అనంతరం అతడిని స్నేహితులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాదరావు తెలిపారు

## దిమిలిలో తాగునీటి కష్టాలు



**రాంబిల్లి ఫిబ్రవరి 22(మనసులో మాట)..** దిమిలి గ్రామపంచాయతీ పరిధిలోని తామరచర్ల వీధివాసులు గత వారం రోజులుగా తాగునీటికై అవస్థలు పడుతున్నారు. మంచి నీటి కోసం ఎవరిని అడిగిన పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ విషయమై స్థానిక పంచాయతీ సెక్రెటరీ మరియు సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా తామచ్చర్ల వీధికి వెళ్లే ఎయిర్ వాల్యూ పాడైందని త్వరలో దీనిని మరమ్మతులు చేపడతామన్నారు. అయితే ఆదివారం విద్యుత్ శాఖ వారు 24 అవర్స్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసే ప్రయత్నంలో తాగునీటి పైపులైను పగలగొట్టారు దీంతో ఈ వీధిలో తాగునీరు సమస్య పరిష్కారానికి మరింత జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాంబిల్లి మండలం ఉపాధ్యక్షురాలు కే. లక్ష్మి ప్రాదేశిక నియోజవర్గం అయిన దిమిలికి తాగునీటి కష్టాలు రావడం నిర్లక్ష్యంగా ఉండిపోవడం ఇదే మొదటిసారి అని వాపోయారు

ఈ వీధిలో సుమారు 2800 జనాభా పైగా నివాసాలు ఉంటున్నారు. నీటి కష్టాలపై రాంబిల్లి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కమల్ వికాస్ ను వివరణ కోరగాఆ సమస్యను రెండు రోజుల్లో పరిష్కారం చేస్తామని వివరించారు.

## కొయ్యూరు సంతలో గిరిజనులకు
# రహదారి భద్రత గంజాయి వ్యతిరేక అవగాహన




**కొయ్యూరు ఫిబ్రవరి 22 (మనసులో మాట):** మండల కేంద్రంలోని వారపు సంతలో మారుమూల గ్రామాల నుండి వచ్చిన గిరిజన ప్రజలతో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగాపాటించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, వాహనానికి సంబంధించిన లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు ఆరోగ్యపరమైన నష్టాలపై వివరంగా అవగాహన కల్పించారు. గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగంపై ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలనిప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ, మంప ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొని ప్రజలకు సూచనలు అందించారు. మారుమూల ప్రాంతాల గిరిజనులు పోలీసుల సూచనలకు సానుకూలంగా స్పందించి సహకారం అందించారు. ప్రజలు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు పునరుద్ఘాటించారు.

# గవరపాలెం బ్రాండ్ "బాలకృష్ణ బస్టాప్" త్వరలో కనుమరుగు

### రోడ్డు నెపంతో తొలగించే కుట్ర జరుగుతున్న నేతలు, అధికారుల మౌనం?
### గవరపాలెం వాసుల బస్ స్టాప్ వసతి లేనట్టేనా?



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 22 (మనసులో మాట):** దశాబ్దాలుగా గవరపాలెం వాసులకు సేవలు అందిస్తున్న బాలకృష్ణ బస్ స్టాప్ త్వరలో కనుమరుగుకానుందని ఆ ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు. దశాబ్దాల క్రితం అప్పటి అవసరాన్ని బట్టి అనకాపల్లి పరిసర ప్రాంతాలలో పేరెందున విల్లూరి శంకరరావు పేరున కుటుంబ సభ్యులు విల్లూరి రమణమూర్తి (లీడర్ పత్రిక అధినేత), విల్లూరి పైడారావు, కుటుంబ సభ్యులు అందరూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారి మీద అభిమానంతో "బాలకృష్ణ బస్ స్టాప్" పేరు మీద తమ స్వంత నిధులతో ఈ సౌకర్యం ఏర్పాటు చేశారు. పట్టణంలో ప్రాముఖ్యత సంతరించుకుని అతి పెద్దదైన గవరపాలెం మొత్తానికి రవాణా లేదా ప్రయాణాలకు వర్షాలకు, ఎండలకు, ప్రయాణీకులు తలదాచుకునేలా ఉంటూ తలలో నాలుకలా ఉండేది. వైజాగ్ లేదా సబ్బవరం వెళ్ళ బస్సులు ఇక్కడ కచ్చితంగా ఆపాల్సిందే. ఎందుకంటే ఈ బస్ స్టాప్ మీదగా వేలాదిమంది రాకపోకలు సాగించడమే కారణం. గవరపాలెంలో అడ్రస్ తెలియాలంటే బాలకృష్ణ బస్ స్టాప్ పేరు ఎత్తాల్సిందే. అనకాపల్లి పట్టణ వాసులకు ముఖ్యంగా గవరపాలెం వాసులకు బాలకృష్ణ బస్ స్టాప్ అంటే తెలియని వారు ఉండరు ఎందుకంటే చిన్నతనం నుంచి ఆ పేరు వింటూనే ఉంటారు ప్రతిరోజు. గవరపాలెం వాసులలో ఇంతలా పెనవేసుకుని, జన జీవనం లో గట్టి బంధం ఏర్పరుచుకున్న దశాబ్దాల బస్ స్టాప్ చరిత్రను స్వార్థపరుల చేతిలో అతి త్వరలో బలి కానుంది. తెర వెనుక కుట్రలు, మేనేజ్మెంట్ అంతా చకచగా జరిగిపోయాయి. ఆ ప్రక్కనే ఉన్న "శ్రీధరాల" వారి ఆస్తిలో ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ నిమిత్తం స్థలం కేటాయించినప్పటికీ సదరు స్థలం కోర్టు తగాయిదాలలో ఉన్న కారణంగా వేరే ప్రత్యామ్నాయం లేకుండా పోయింది, అనకాపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు కాగా కొత్తగా మరిన్ని వసతులు ఏర్పాటు చేయాల్సింది పోయి, మునిసిపాలిటీగా ఉన్నప్పుడు ఏర్పడిన వసతులు సైతం తొలగించే ప్రయత్నం గవరపాలెం వాసులుజీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయం అందరికీ తెలిసినప్పటికీ బాలకృష్ణ అభిమానులు, ఎన్టీర్ అభిమానులు, గవరపాలెంలో నాయకులుగా చలామణి అవుతున్న వారు గాని, ఎంపీ, ఎమ్మెల్యే, ముఖ్యంగా సదరు ప్రాంగణం మానేజ్మెంట్ చేయవలసిన జీవీఎంసీ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకుని కూర్చోవడం అత్యంత బాధాకరం. ఇప్పటికైనా మేలుకొని గవరపాలెం, పరిసర ప్రాంతాల ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న బాలకృష్ణ బస్ స్టాప్ అనే చిన్నపాటి సౌకర్యంను కాపాడుకుంటారో, కాల గర్భంలో కలిపేసుకుంటారో వేచి చూడాల్సిందే.

# 26 నుండి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చీడికాడ, ఫిబ్రవరి 22, (మనసులో మాట)..** మండలంలో ఈనెల 26 నుండి జనసేన పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతుందని మండల జనసేన పార్టీ కన్వీనర్ జీవి మూర్తి అన్నారు. మండల కేంద్రమైన చీడికాడ శివాలయంలో మండల పార్టీ అధ్యక్షులు జీవీ మూర్తి అధ్యక్షతన మండల జనసేన పార్టీ సమావేశం ఆదివారం జరిగింది ఈ సందర్భంగా పూర్తి మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని పార్టీ క్రియాశీలక వాలంటీర్లకు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది మండలం నుంచి అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయవలసిందిగా పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో 12 మంది సభ్యులతో మండల కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది

**మండల కమిటీ వివరాలు..**

మండలఉపాధ్యక్షుడిగా మజ్జి కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా మురికిటి అప్పారావు, పెంటకోట సూరిబాబు లను, సోషల్ మీడియా ఇన్చార్జిగా మధుమతి శివ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రాజు కార్యదర్శులుగా రాము, నాయుడు, స్వామి, సోము నాయుడు,అనిల్, రామారావు, విజయ్ లను నియమిస్తూ మండల పార్టీ తీర్మానం చేయడం జరిగిందని మూర్తి తెలిపారు .

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సంతోష్,నాగరాజు,కిరణ్,కృష్ణ,రాము,స్వామి,చెర్రీ, అచ్చెన్నాయుడు, కొండలరావు,చిన్న,శ్రీకాంత్, గణేష్,చంద్రశేఖర్, రామనాయుడు,కృష్ణ తో పాటు పలువురు జన సైనికులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా శ్రీమరిడిమాంబ అమ్మవారి దేవాలయం ప్రారంభోత్సవం

### - భారీగా ఏర్పాట్లు చేసిన తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామ పెద్దలు



**మునగపాక, ఫిబ్రవరి 22, మనసులో మాట..** మండలంలో గల తోటాడ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయం అత్యంత వైభవంగా ప్రారంభించారు. తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని మరిడిమాంబ అమ్మవారు గుడిని తక్కువ సమయంలో నిర్మించడం అందరిని అబ్బుర పరిచింది. ఆదివారం ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని అమ్మవారి గుడి ప్రాంగణాన్ని రంగులు, పూల తోరణాలు, రంగురంగుల రంగవల్లికలు, క్లాత్ డెకరేషన్, తాటాకు చలువ పందిళ్లు తో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆగమ శాస్త్రం ప్రకారం 11, 52 నిమిషాలకు ప్రారంభించారు.తెల్లవారుజాము నుంచే రిత్వికులు చే హోమాలు, ప్రత్యేక పూజలు తోపాటు సాంస్కృతిక, భక్తి గీతాలు ఆలాపన, కీర్తనలు అనంతరం అన్న మహాసమరాధన కార్యక్రమం నిర్వహించారు. తోటాడ, గవర్ల అనకాపల్లి, టీ సిరసపల్లి, నారాయుడుపాలెం, మూలపేట, కాకరపల్లి తదితర గ్రామాలు ప్రజలు ఉత్సవంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో దేవాలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణాలకు సహకరించిన నిర్వాహకులను గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సత్కారాలు జరిగాయి.

# కర్రి పార్వతమ్మ కు సీపీఎం నివాళి



**అచ్యుతాపురం ఫిబ్రవరి 22 మనసులో మాట..** దివంగత సీనియర్ సిపిఎం నాయకుడు భార్య పార్వతమ్మ సిపిఎం ,ఐద్వా వ సీనియర్ నాయకులు మూడవ వర్ధంతి సందర్భంగా తిమ్మరాజుపేట గ్రామంలో పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తిమ్మరాజుపేట శాఖ కార్యదర్శి సరగడం రామనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము ,సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో పుట్టి రైతులు, పేదలు, మహిళలు సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని గ్రామీణ ప్రాంతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఉపాది పోగోడుతున్నదని రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల వలన పేదలు మరింత పేదలుగా మారుతున్నారని సమాజంలో అందరికీ సమాన అవకాశాలు అదే విధంగా ప్రజా పోరాటాలు నిర్వహించినప్పుడే పార్వతమ్మకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ రంగారావు, కర్రీ వెంకనాయుడు, రాజు, వెలగా అచ్చయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# గంపరాయలులో భవనం ప్రారంభం


**పెదబయలు ఫిబ్రవరి 22 మనసులో మాట :** గంపరాయి లో స్వర్ణ గ్రామ పంచాయితీ ప్రారంభోత్సవ చేసిన గ్రామ సర్పంచ్ బోర్గం అచ్చమ్మ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి జ్యోతి వీఆర్వో తాత్కాలిక పంచాయతీ నిధుల ద్వారా పూర్తిచేసి ప్రజల సేవకు అంకితభవం కావాలని పనులు త్వరితగా పూర్తి చేసి తాత్కాలిక ప్రారంభాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలం మండల ఎంపీపీ బోండా వరహాలమ్మ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు సిబ్బంది వారి యొక్క సేవలు ప్రభుత్వం స్పందించక పంచాయతీ నిధుల తో ప్రజలకు ఎల్లవేళలా సేవలందించి వానకు ఎండకు ఇరుకు గా ఉన్న పాత భవనాన్ని దృష్టి సారించి వాటిపై ప్రజలు యొక్క సేవను మెరుగుపడేందుకు కృషి బాధ్యత తో మరింత బలోపేతానికి పంచాయతీలో ఉన్న సామాగ్రిని చొరవ తీసుకుని పూర్తి చేసి ముందుకు సాగనివ్వాలనే ఉద్దేశంతో పంచాయితీ కార్యదర్శి జ్యోతి ముఖ్యపాత్ర పోషించి అన్ని సేవలను అందుబాటులో తీసుకో రావాలన్న ఉద్దేశంతో ప్రజలందరూ నూతన భవనానికి తొలి అడుగులు వేయాలన్న దృక్పథంతో ఉత్సాహాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ బొంజుబాబు వెల్ఫేర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి



**చీడికాడ, ఫిబ్రవరి 22, (మనసులో మాట)..** పేదల అండగా సీఎం సహాయ నిధి పనిచేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు ఆయన ఆదివారం తునివలస గ్రామానికి చెందిన కోట్యాడ నాయుడుకు 21వేల 200 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును ఇంటి పాలెం గ్రామానికి చెందిన శంకరాల సూరి గోవిందరావుకు 57,400 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేద రోగులకు ఈ సీఎం సహాయనిది ఎంతగానో బాధపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు కోణం రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కోట్యాడ చిన్నంనాయుడు జైత వరం ఎంపిటిసి పైలా ముత్యాల నాయుడు గ్రామ టిడిపి అధ్యక్ష కార్యదర్శలు విసారపు నాగేశ్వర రావు సిరస పల్లి వెంకటేశ్వరరావు సీనియర్ టిడిపి నాయకులు సిరిసల్లి నానాజీ పాల్గొన్నారు

## అరకులోయ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి అభిషేక్



**అరకులోయ, ఫిబ్రవరి 22 మనసులో మాట):** అరకు లోయ పోలీస్ స్టేషన్ను అల్లూరి సీతారామరాజు డిఎస్పి అభిషేక్ ఆదివారం సందర్శించారు. అరకులోయ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రికార్డ్స్ మరియు పెండింగ్ లో ఉన్న కేసుల ను క్షుణంగా తనిఖీ చేసిన డి.ఎస్.పి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న తొందరగా పూర్తి చేయాలని అరకులోయ సీఐ ఎల్ హిమగిరి ఎస్సై జి గోపాలరావు లను ఆదేశించారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే అరకులోయ సర్కిల్ పరిధిలోని అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి లో గల గంజాయి పండించడం గాని అక్రమ రవాణా గానిజరగకుండా పూర్తిగా అరికట్టడానికి ప్రత్యేకచర్యలు చేపట్టాలని డి.ఎస్.పి ఆదేశించారు.అరకులోయ పోలీస్ స్టేషన్ సందర్శనలో భాగంగా స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది గురించి డిఎస్పి అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా మునగపాక శ్రీకృష్ణ దేవాలయం రెండో వార్షికోత్సవ వేడుకలు



**మునగపాక..ఫిబ్రవరి 22 మనసులో మాట):** మండల కేంద్రం మునగపాక శ్రీకృష్ణ యువజన సంఘం, తంపర్ మూల, సంతబయల ఆదివారం శ్రీకృష్ణ దేవాలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు తరలివచ్చి శ్రీ కృష్ణ భగవానున్ని కి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భారీ స్థాయిలో గ్రామస్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా శ్రీకృష్ణ దేవాలయాన్ని సుందరంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కోలాటాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కిముదు పల్లి శ్రీ శ్రీశ్రీ శివ కేశవ స్వాముల పంచవర్ష వారోత్సవాలు ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ఎన్నిక





**పెదబయలు ఫిబ్రవరి 22 మనసులో మాట :** అల్లూరి సీతారామరాజు (జిల్లా) పెదబయలు (మండల)కిముదుపల్లి గ్రామం లో ఏప్రిల్ లో జరగబోయే శ్రీశ్రీశ్రీశ్రీ శివకేవస్వాములవారి పంచవర్ష వారోత్సవాలు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గా కొడా ఈశ్వరరావు,ప్రధాన కార్యదర్శి గా గండేరు నిరీక్షణ రావు కిముదుపల్లి గ్రామ ఆలయ అర్చకులు మరియు పంచాయతీ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 26,27,28,తెదినా శ్రీశ్రీశ్రీశ్రీ శివకేవస్వాములవారి పంచవర్ష వారోత్సవాలు(జాతర) ముడు రోజులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని,ఐదు సంవత్సరలు ఒక్కసారి పూర్వ ఆచారాలతొ ఘనంగా సంస్కృతి కార్యక్రమం కూడా ఏర్పాటు చెస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మర్రిచెట్టు రంగనాయుడు, కొడా సింహాద్రి, కొడా కృష్ణ మూర్తి, చింతడి శ్రీరాంమూర్తి, ఉప అధ్యక్షుడు ఓండ్రు రాంగోపాల్, కొడా రామకృష్ణ, బొడచెట్టి వంశీ, గండేరు అప్పుల కొండ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంగనైని ఆనద్, బెరా తాతా బాబు, మెల్లకి ప్రవిన్ కుమార్, కోశాధికారి కిముదు శివ లింగం నాయుడు, కొడా లక్ష్మయ్య, మెల్లకి అనిల్ కుమార్,ఆలయ అర్చకులు మంతిరి సత్యనారాయణ, నీలకంఠ, యూత్ కమిటీ సభ్యులు, బొడచెట్టి అశొక్,పలాసి సింహాద్రి, కిముదు రవికాత్, బొస్, స్వామి పాల్గొన్నారు.

## రాంబిల్లి మండల గ్రామ వైసిపి కమిటీలను సమీక్ష



**రాంబిల్లి ఫిబ్రవరి 22( మనసులో మాట)..** మండలంలోని వైసిపి మండల, గ్రామ కమిటీలను ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మామిడి వాడ పార్టీ కార్యాలయంలో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ధర్మ శ్రీ మాట్లాడుతూ గ్రామ కమిటీలను నమోదు చేయడంలో జిల్లాలోని మొదటి స్థానంలో ఉన్నందుకు మండల పార్టీ అధ్యక్షుడు కిషోర్ రాజును ఆయనకి సహకరించిన గ్రామ టీములను ప్రశంసించారు. అలాగే సీనియర్లను క్లస్టర్ పర్సన్లను నియమించి వారికి బూత్ కమిటీలు ఏర్పాటును చేయాలని సూచించారు. అలాగే మిగతా మూడు మండలాలకు కమిటీలను ఏర్పాటు చేయడంలో స్ఫూర్తి కలిగించి నియోజకవర్గము నుండి 7500 కు పైగా సభ్యులు నమోదు చేయించినందుకు ధర్మ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. కమిటీలను ఏర్పాటు చేయడం వల్ల పార్టీకి ఆ వ్యక్తులకు పార్టీతో అనుబంధం కొనసాగి ప్రయోజనకరంగా ఉంటుందని కమిటీలు కు దిశ నిర్దేశాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎంపీపీ గొట్టిముక్కల శిరీష శీను బాబు మండల పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు కిషోర్ రాజు, మండల వైసీపీ ప్రచార కార్య దర్శి కొవిరి రామకృష్ణ, వైసిపి మండల యూత్ ధూళి వెంకట్, వియ్యపు చిరంజీవి, ఎంపీటీసీలు దూళి అమ్మాజీ రమణ, పి వెంకట్రావు, కన్నం తిరుపతిరావు, ఉప్పులూరి నాయుడు, సిహెచ్ చిట్టి బాబు అగ్ర హరపు బాబురావు, తేటకాలి సత్యనారాయణ, గేదెల శ్రీనివాసరావు, కన్నూరి ప్రసాద్, వానపల్లి అరుణ్ లత జగన్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెట్టుపల్లి లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం

### - రోగులను పరీక్షించిన శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 22, ( మనసులో మాట)** : మండలంలోని చెట్టుపల్లిలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఉదయం 9 గంటలకు మొదలైన శిబిరం మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగింది. కూటమి నాయకులు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీ కిరణ్ ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు సీనియర్ ఆప్టోమెట్రిస్ట్ రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 240 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, ఆపరేషన్లు అవసరమైన 30 మందిని గుర్తించారు. వీరికి నర్సీపట్నం శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రిలో మరిన్ని పరీక్షలు నిర్వహిస్తారు. ఆపరేషన్లు అవసరమైన వారిని ప్రత్యేక బస్సులో కాకినాడ తీసుకువెళ్లి, ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి తిరిగి నర్సీపట్నం చేర్చే వరకు కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి బాధ్యత తీసుకుంటుందని వైద్యురాలు తెలిపారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణురాలు మాట్లాడుతూ, సర్వేంద్రియాణం నయనం ప్రధానం అన్న చందంగా మానవ జీవితంలో కన్ను ఒక ప్రత్యేక విలువైన అవయవమని, కంటి విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమాత్రం చూపు మందగించినా వెంటనే కంటి వైద్యులను సంప్రదించాలన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన కూటమి నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కూటమి నాయకులు మాట్లాడుతూ, వైద్య శిబిరం నిర్వహించిన కాకినాడ శ్రీ కిరణ్ ఆసుపత్రి సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పూడి చక్రవర్తి, గ్రామ సర్పంచ్ గజాల సూరిబాబు, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం రమణ, మోపాడ సత్యప్రసాద్, పసుపులేటి అప్పలనాయుడు, కలిమి సత్తిబాబు, కాకినాడ, నర్సీపట్నం శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రికి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మరిడిమాంబ ఆలయ ప్రతిష్ఠ వేడుకలు

### - హోమాలు, ఆధ్యాత్మిక, అన్న మహాసామారాధన ఏర్పాటు - విశేష సేవలు అందించిన నాగేశ్వరావును సత్కరించిన గ్రామస్తులు



**మునగపాక, ఫిబ్రవరి 22 (మనసులో మాట):** తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామాలు ప్రజలు సైయుక్తంగా నిర్మించుకున్న మరిడిమాంబ అమ్మవారు దేవాలయం అలాగే సత్తమ్మ తల్లి అమ్మవారు దేవాలయం అంగరంగ వైభవంగా ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వేద పండితుల బృందం తెల్లవారు జాము నుంచే హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, చిటికెల భజనలు, భక్తి గీతాలు ఆలాపన ముఖ్యంగా మహిళలచే తాడు పెద్ద సేవ గరిడి అందర్నీ విశేషంగా ఆకొట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ అన్న సమారాధనలో పరిసర గ్రామాలు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.తోటాడ ఉత్సవ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నాగేశ్వరావును రెండు గ్రామాలు పెద్దలు ఘనంగా సత్కరించారు. ఆదివారం మరిడిమాంబ అమ్మవారు అలాగే సత్తమ్మ తల్లి అమ్మవారు నూతన దేవాలయాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామ పెద్దలు సత్కరించి, దొడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతూ తక్కువ సమయంలో దేవాలయాలను 35 లక్షలు నిధులతో పూర్తిగా నిర్మించి ప్రారంభోత్సవం చేయడంలో రెండు గ్రామాల కమిటీ సభ్యులు విశేష కృషి చేశారని, ముఖ్యంగా మాజీ సర్పంచ్ పొలమరశెట్టి నాగేశ్వరరావు గత ఐదు నెలలుగా సొంత పనులు మానుకొని పూర్తి సమయం నిర్మాణాల కోసం వెచ్చిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించారని కొనియాడారు.

# వడ్డాది వెంకన్న కళ్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కొత్తకోట సిఐ కోటేశ్వరరావు



బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 22 (మనసులో మాట); మండలంలోని వడ్డాదిలో ఈ నెల 26 నుండి మార్చి నెల 4 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లను ఆదివారం కొత్తకోట సిఐ కోటేశ్వర రావు పరిశీలించారు. వడ్డాది ఆలయం ఉన్న గిరిజాంబగిరి కొండ చుట్టూ, కొండపైన ఉన్న ఆలయంలోనూ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను ఆయన దగ్గరుండి సమీక్షించారు. ఆయన బుచ్చయ్యపేట ఎస్ఐ శ్రీనివాస్ రావు, ఆలయ ఈవో మరియు ఉత్సవ కమిటీ సభ్యులతో కలసి వెంకటేశ్వర స్వామి గుడినీ సందర్శించారు. గుడి ప్రాంగణంలోనీ భక్తులు నిలబడే క్యూ లైన్లుకు బారికేడ్ల ఏర్పాటు కోసం, వాహనాల నిలుపు పార్కింగ్ స్థలాలు కోసం ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి, వాటికోసం తగు సూచనలు ఇచ్చారు. అలాగే ఆలయ ప్రాంగణంలోనీ అన్ని ప్రదేశాలు కవర్ అయ్యేలా సిసి టివి కెమెరాల కూడా ఏర్పాటు చేయాలని, శ్రీ వారి కళ్యాణం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉత్సలలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ్ సంఘటనలు జరగకుండా అన్నీ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటునమ్మని సిఐ కోటేశ్వరరావు తెలిపారు.

# అనకాపల్లి లో భారీ వ్యయంతో ఏర్పాటైన బుల్ రాక్ ఫిట్నెస్ జిమ్

### - ముఖ్య అతిధి జిల్లా క్రీడా ఆధికారిణి పూజారి శైలజ చే ప్రారంభం



**అనకాపల్లి, ఫిబ్రవరి 22 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లో గల మెయిన్ రోడ్ లోని అత్యంత భారీ వ్యయంతో బుల్ రాక్ ఫిట్నెస్ జిమ్ ను అత్యంత భారీ వ్యయంతో నెలకొల్పారు. ఆదివారం ఈ జిమ్ ను ముఖ్య అతిధి అనకాపల్లి జిల్లా క్రీడా అధికారిని (స్పోర్ట్స్ ఆఫీసర్) పూజారి శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ ఓనర్స్ పెంటకోట లోకేష్, ఇల్లపు సంతోష్ కుమార్, పెంటకోట శ్యామ్ కుమార్ లను అభినందిస్తూ పట్టణ ప్రజలకు అందుబాటులో మంచి వాతావరణంలో నెలకొల్పినందుకు శైలజ అభినందించారు. వచ్చే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన మంచి పౌష్టికాహారం నాచురల్ డైట్ ప్లాన్లు చెప్పాలని సూచించారు. నేషనల్ బాడీ బిల్డర్ శిలపరశెట్టి బాబి, నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మొల్లేటి వాసు, పెంటకోట షణ్ముఖేశ్వరరావు, సురేంద్ర, కళ్యాణ్ నారాయణ, జిమ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రికెట్టర్ కు ఆర్థిక సాయం



**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 21..** జింక్ మైదానంలో సీనియర్ క్రికెటర్ మరియు గాజువాక గ్రీన్స్ మాజీ క్రికెటర్ శేఖర్ గారికి, అనారోగ్య కారణాల దృష్ట్యా సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) నుండి మంజూరైన 3 లక్షల చెక్కును మన గాజువాక ఎమ్మెల్యే మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా, సీనియర్ క్రికెటర్ల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ , వి డి సి ఎ జాయింట్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి గారు, సీనియర్ క్రికెటర్ వై వి సాయి కుమార్, మాజీ ఆర్మీ ఉద్యోగి & సీనియర్ క్రికెటర్ నూకరాజు, ఎన్ డి వి హెడ్ కోచ్ రాజారావు, వి ఎస్ సీనియర్ క్రికెటర్ వెంకటరమణ, సీనియర్ క్రికెటర్ & న్యూస్ లీడర్ చిన్నా, సీనియర్ క్రికెటర్ శేఖర్,వై రఘు, జిఎస్ గంధం నాగేష్,వి.కృష్ణ, ధరణి, అనిల్, కిరణ్, గోమాడ వాసు, బుల్లెట్ శ్రీను, వాసు, మొల్లి రవి, అచిత్ వర్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మరిడిమాంబ ఆలయ ప్రతిష్ఠ వేడుకలు

### - విశేష సేవలు అందించిన నాగేశ్వరావును సత్కరించిన గ్రామస్తులు



మునగపాక, ఫిబ్రవరి 22 (మనసులో మాట): తోటాడ ఉత్సవ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నాగేశ్వరావును రెండు గ్రామాలు పెద్దలు ఘనంగా సత్కరించారు. ఆదివారం మరిడిమాంబ అమ్మవారు అలాగే సత్తమ్మ తల్లి అమ్మవారు నూతన దేవాలయాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామ పెద్దలు సత్కరించి, దొడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతూ తక్కువ సమయంలో దేవాలయాలను 35 లక్షలు నిధులతో పూర్తిగా నిర్మించి ప్రారంభోత్సవం చేయడంలో రెండు గ్రామాల కమిటీ సభ్యులు విశేష కృషి చేశారని, ముఖ్యంగా మాజీ సర్పంచ్ పొలమరశెట్టి నాగేశ్వరరావు గత ఐదు నెలలుగా సొంత పనులు మానుకొని పూర్తి సమయం నిర్మాణాల కోసం వెచ్చిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాపేటి పరమేశు, పొలమలశెట్టి ఆనంద్,పి సుధా, పి బాగేశ్వరరావు, బొడ్డేడ శ్రీను, మల్ల నాయుడు, ఆళ్ల వెంకటేష్, ఏ సూరిబాబు, పి గంగాజీ, ఆళ్ల అనిల్, ఏ శివాజీ, దొడ్డి బాబునాయుడు,పి ప్రసాద్, ఏ ప్రసాద్, కోయిలాడ జగదీష్, దొడ్డి రాముడు, మల్ల పెద్ద, సూరిబాబు (టైలర్).



### నిరంకారీ మిషన్ ఆధ్వర్యంలో

# ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు

**ఎస్. రాయవరం, ఫిబ్రవరి22,(మనసులో మాట):** ఎస్ రాయవరం మండలం వొమ్మవరం గ్రామ సమీపంలోని వరాహ నదితో పాటు నేస్తాలమ్మ ఆలయ ప్రాంగణం వద్ద సంత్ నిరంకరీ మిషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, నాచు, చెత్త తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. నిరంకారీ మిషన్ సభ్యుల ఆధ్వర్యంలో వరాహనదిలో ప్లాస్టిక్,నాచు తొలగించే కార్యక్రమాన్ని మిషన్ సభ్యులు చేపట్టారు. స్థానిక నేస్తాలమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న చెట్లు పరిసర ప్రాంతంలోనే చెత్తను తొలగించారు.ఈ సందర్భంగా మిషన్ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా నదీ జలాలు కలుషితం కావడంతోపాటు పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ సంయోజకులు చిదంబర రావు,నాగరాజుతో పాటు ప్రచారకులు సత్యవతి, వెంకటలక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వాహనాలు తనిఖీ



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి22,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం జెవిపాలెం గ్రామవద్ద ఆదివారం ఎస్. రాయవరం పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహించారు. యలమంచిలి, ఎస్. రాయవరం రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను నిలుపుచేసి హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనాదారులుకు ఎంవి చలానా లు విధించారు. ఎస్ఐ విభీషణరావు అధ్వర్యంలో వాహనాలు రికార్డులును పరిశీలించి,రికార్డులులేని వాహనాదార్లు కు జరిమానావిధించారు.

# కానిస్టేబుల్ ధనుంజయకు ఉత్తమ సేవ అవార్డు

### - జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ చేతుల మీదుగా

**గూడెం /సీలేరు ఫిబ్రవరి 22(మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి గూడెం కొత్తవీధికి పోలీస్ స్టేషన్ చెందిన కానిస్టేబుల్ ధనుంజయకు ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు లభించింది. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.జీ.కేవీధి పోలీస్ స్టేషన్లో కంప్యూటర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న ధనుంజయను 2025 సంవత్సరానికి ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్గా ఎంపిక చేశారు. విధుల్లో క్రమశిక్షణ, సమర్థతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా సేవలు అందిస్తున్నందుకు ఆయనను అధికారులు అభినందించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్ అవార్డును అందజేసి, భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జీకేవీధి పోలీసు అధికారులు ధనుంజయను అభినందించారు.

# యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దేశ ప్రతిష్టను దిగజార్చారు

### - కూటమి నేతలు మాధవ్ , పల్లా ధ్వజం



**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 22..** విశాఖ జివిఎంసి ఎదురుగా మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధ నగ్నంగా నిరసన చేసినదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాహుల్ గాంధీ డౌన్ డౌన్ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నిరసన వ్యక్తం చేసారు. దేశ ప్రతిష్టను దిగజార్చేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు , బిజేపి ఫ్లోర్ లీడర్ విశాఖ నార్త్ శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజు టిడిపి జిల్లా అధ్యక్షులు పట్టాభి ,బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు , గూటూరు శంకరరావు ,సిరసపల్లి నూకరాజు ,ములకలపల్లి ప్రకాష్,దాడి రమేష్ ,ఆర్పి సింగ్, పటేల్ తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రాజమహేంద్రవరంలో అనూరియా కేసులు..





- అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం
- కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలతో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ దర్యాప్తు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రమైన రాజమహేంద్రవరం నగరంలో 'అనూరియా' లక్షణాలతో పలువురు బాధపడుతున్న విషయం వెలుగు చూసింది. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఆదివారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం పట్టణంలో అనూరియా (మూత్రం ఆగిపోవడం) కేసుల క్లస్టర్‌పై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలియజేసిన వివరాలు ప్రకారం..ఈ నెల 22న (ఆదివారం) రాజమహేంద్రవరం కిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ నుండి లాలా చెరువు పరిధిలోని చౌడేశ్వర నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాలకు చెందిన నలుగురు వ్యక్తులు 'అనూరియా' లక్షణాలతో ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం అందిందన్నారు . వెంటనే జిల్లా సర్వైలెన్స్ అధికారికి సమాచారం అందించి అత్యవసరంగా విచారణ ప్రారంభించామన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా సర్వైలెన్స్ అధికారి, జిల్లా ఎపిడెమియాలజిస్ట్, ఎపిడెమిక్ సెల్ బృందం కిమ్స్ ఆసుపత్రిని సందర్శించి బాధితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. వైద్యుల ప్రాథమిక నివేదికలు, కుటుంబ సభ్యుల వివరాలు, కేసు చరిత్ర ఆధారంగా ఆకస్మిక మూత్రపిండ వైఫల్యం అనుమానం వ్యక్తమవుతోందన్నారు. ఫీల్డ్ స్థాయి విచారణలో బాధితులందరూ ఒకే స్థానిక పాల విక్రేత వద్ద నుంచి పాలు కొనుగోలు చేసి వినియోగించినట్లు గుర్తించినట్లు తెలిపారు. తదుపరి సర్వైలెన్స్ తనిఖీలో మరో నాలుగు కేసులు ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో గుర్తించబడడంతో మొత్తం కేసుల సంఖ్య ఎనిమిదికి చేరిందన్నారు. బాధితులందరూ 60 సంవత్సరాల పైబడినవారు కాగా, చౌడేశ్వర నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లోని నాలుగు కుటుంబాలకు చెందిన వారుగా గుర్తించారు. ప్రస్తుతం అంటువ్యాధి లక్షణాలు ఉన్నట్టు ఆధారాలు లేవు. కొత్త కేసులు నమోదు కాలేదు. కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్‌ఆర్టీ) ఏర్పాటు చేసి సమగ్ర ఎపిడెమియాలజికల్, క్లినికల్ విచారణ చేపట్టారు. ఆహారం, నీరు, మల నమూనాలు సేకరించి ప్రయోగశాల పరీక్షలకు, ఫోరెన్సిక్ పరిశీలనకు పంపించామన్నారు. అనుమానిత పాల వనరును ఫుడ్ సేఫ్టీ అధికారి పరిశీలించి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలకు సురక్షితమైన ఆహారం, పాలు వినియోగంపై అవగాహన కల్పించడం , ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.ప్రస్తుతం ప్రజారోగ్య పరంగా పరిస్థితి స్థిరంగా ఉంది. ప్రయోగశాల నివేదికలు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోబడతాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## అనూరియా వ్యాధితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మంత్రి కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** తూర్పు గోదావరి జిల్లాలో అనూరియా (మూత్రపిండాల వ్యాధి) కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం సూచించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులు, వైద్య వర్గాలతో కలిసి తాజా పరిస్థితులను ఆదివారం ఫోన్ ద్వారా సమీక్షించినట్లు ఆయన తెలిపారు. అనూరియా వ్యాప్తి నివారణ కోసం అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలి, తక్షణమే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు మంత్రి భరోసా ఇచ్చారు. ప్రజలు ఆరోగ్య నియమాలను పాటిస్తూ, ఏవైనా లక్షణాలు కనబడితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలోని క్షేత్ర స్థాయి అధికారులు అన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు భయాందోళనకు లోనుకావాల్సిన అవసరం లేకుండా, ఆందోళన రహితంగా ప్రభుత్వ సూచనలను అనుసరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 'అనూరియా' కేసులపై ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ఆరా

**- ఫోన్‌లో సమీక్ష - కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచన - అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** రాజమహేంద్రవరం పట్టణంలో నమోదైన 'అనూరియా' (మూత్రం ఆగిపోవడం) కేసుల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై చర్యలు కొనసాగిస్తోంది. ఈ విషయమై రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఆదివారం రాత్రి ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి, ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్‌ఆర్టీ) విచారణ పురోగతి, నమూనాల సేకరణ, ప్రయోగశాల పరీక్షల వివరాలను ఎంపీకి అధికారులు వివరించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. అనుమానిత ఆహార పదార్థాలపై, ముఖ్యంగా పాల సరఫరా వనరులపై ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమగ్ర తనిఖీలు చేపట్టి, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. ప్రజల్లో ఎలాంటి ఆందోళన లేకుండా పారదర్శకంగా సమాచారం అందించాలని, ఆరోగ్య భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ఇప్పటికే కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అప్రమత్తంగా పనిచేస్తోందని, పరిస్థితి ప్రస్తుతం నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు. ప్రయోగశాల నివేదికలు వచ్చిన వెంటనే తగిన చర్యలు మరింత బలోపేతం చేయబడతాయని వైద్య ఆరోగ్య అధికారులు ఎంపీ పురంధరేశ్వరికి తెలిపారు.




# ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

# హ్యాపీ..హ్యాపీ సండే

- రోజుకు ఐదు వేల అడుగులు వేయడం అలవాటు చేసుకుంటే, ఆరోగ్యం మన వెంట నడుస్తుంది
- 5కే రన్ లో పాల్గొన్న ప్రముఖ హాస్య నటుడు భద్రం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** నగర ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చటంతో పాటు ఆనందాన్ని పంచే లక్ష్యంగా హ్యాపీ సండే కార్యక్రమాన్ని పునరుద్ధరించినట్లు రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆదివారం స్థానిక ఏకేసీ కాలేజీ రోడ్డులోని నందమూరి తారక రామారావు పార్క్ (హ్యాపీ స్ట్రీట్ పార్క్) వద్ద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హ్యాపీ సండే' కార్యక్రమం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా యువకులు పాటలు, నృత్యాలతో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. నగర, పుర ప్రజల ఆనందం, జీవన ప్రమాణాలు పెంపొందించడం, ఒత్తిడి లేని జీవన శైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. వేగంగా మారుతున్న జీవన విధానంలో ప్రజల్లో సామాజిక అనుబంధం, సానుకూల దృక్పథం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి నెల 2వ, 4వ ఆదివారాల్లో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు హ్యాపీ సండే కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఈ రోజు 5కే వాక్, జుంబా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇకపై యోగా, ధ్యానం, నడక, సైక్లింగ్, క్రీడా పోటీలు, సంగీతం, సాహిత్య, కళా ప్రదర్శనలు తదితర కార్యక్రమాలను కూడా చేపట్టనున్నట్లు వివరించారు. ప్రతి రోజూ కనీసం ఐదు వేల అడుగులు నడక అలవాటు చేసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రక్త ప్రసరణ సక్రమంగా సాగుతుంది. ఒత్తిడి తగ్గి, శరీర బరువు నియంత్రణలో ఉండటానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా నడవటం వల్ల మానసిక ఉల్లాసం పెరిగి రోజు వారీ పనులను ఉత్సాహంగా నిర్వహించగలుగుతారు. అందు వల్ల ప్రతి ఒక్కరూ రోజు వారీ జీవన శైలిలో నడకను భాగం చేసుకోవడం అత్యంత అవసరం. అన్ని వయసుల వారు ఈ వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించవచ్చని, వారిలోని సృజనాత్మకతను వెలికి తీయటానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. హ్యాపీ సండే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యమయ్యేలా జిల్లా యంత్రాంగం తరపున సమగ్ర ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు భద్రం, ఆర్‌ఎంసీ ఉద్యోగులు, పలువురు సినిమా ప్రముఖులు, వాకర్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, చిన్నారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మదీనా మసీదు అభివృద్ధికి కృషి చేయండి

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** స్థానిక దానవాయి పేట మదీన మసీదు అభివృద్ధికి కృషి చేయాలని, సదరు మసీదుకు నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. దానయి పేట మదీన మసీదుకు నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ అబ్దుల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ గౌరవాధ్యక్షులు మహబూబ్ జానీ, ఎస్‌డీ అమీరుద్దీన్‌షా, అధ్యక్షుడు ఎండీ కరీమ్ మహిద్దీన్, ఉపాధ్యక్షుడు సయ్యద్ అప్సర్, కార్యదర్శి షేక్ ఇంతియాజ్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ ఫయాజ్, కోశాధికారి షాజహాన్, సభ్యులు ఎండీ అహ్మద్ మోహిద్దీన్, షేక్ అబ్దుల్ రెహ్మాన్, షాజీద్ జిలానీ, యం.డి అష్రఫ్ ఆలీ.. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును కలిసి కమిటీలో తమను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మసీదు అభివృద్ధికి, ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ బషీర్, సయ్యద్ అప్సరీ, యం.డి అస్లాం, యం.డి బాన్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమకు మహర్దశ

**రావులపాలెం నుండి అమలాపురం జాతీయ రహదారి**

**9 అడుగులు వెడల్పు - ముఖ్య కార్యదర్శి కృష్ణ**





**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 22:** రావులపాలెం నుండి రాజమండ్రి వెళ్లే 216 జాతీయ రహదారి నుండి అమలాపురం పేరూరు జాతీయ రహదారుకు కలుపుతూ ఇటీవల రోడ్డు నిర్మాణం కోసం భూ సేకరణ చేపట్టారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం పూర్తి అయితే కోనసీమకు మహర్ధశ పడుతుందని నిపుణులు అంటున్నారు.కోనసీమ కు జాతీయ రహదారి రైల్వే మార్గాలు లేకపోవడంతో ఇక్కడ పూర్తిస్థాయిలో అభివృద్ధి లేదు. కేవలం వ్యవసాయంపై వచ్చే ఆదాయం తప్ప ఐటీ రంగాలు ఏమి కోనసీమలో లేవు. జాతీయ రహదారులు రైల్వే లైన్లు కోనసీమకు పూర్తిస్థాయిలో అందుబాటులో వస్తే ఈ జిల్లా కూడా అభివృద్ధితో దశలో ఉంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అమలాపురం టు రావులపాలెం ప్రతిపాదిత జాతీయ రహదారి 216 జు కనీసం 27 మీటర్లు (90 అడుగులు) వెడల్పుతో నిర్మాణానికి వీలుగా ప్రతిపాదనలు రూపొందించాలని రహ దారులు భవనాల శాఖ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు అధికా రులు ఆదేశించారు. ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోపర్యటించారు. అమలాపురం నందు ఎంపీ ఎమ్మెల్యేలు, జాతీయ రహదారులు ఇంజనీర్లు రెవెన్యూ ఉన్నతాధికారులతో నూతన ప్రతిపాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కోనసీమ జిల్లా వాసుల చిరకాల వాంఛ గా ఉన్న ఈ జాతీయ రహదారి నాలుగు లైన్లుగా నిర్మించాలన్న అభ్యర్థుల మేరకు 27 మీటర్ల వెడల్పుకు అనువుగా ప్రతిపా దనలు రూపకల్పన చేసి సమర్పించాలని ఆదే శించారు. 27 మీటర్ల వెడ ల్పుగాను భూసేకరణ ప్రస్తుతం ఉన్న భవనాల తొలగింపు నష్టపరిహారాలు విషయాలపై కూడా సర్వే అనంతరం ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోనసీమ జిల్లాకు చిన్న పాటి రోడ్డు మార్గాలు తప్ప రైలు మార్గాలు వంటి సౌకర్యాలు లేవని, కోనసీమను బాహ్య ప్రపంచంతో అనుసంధానం చేసే దిశగా నాలుగు లైన్ల రహదారి అత్యంత అవసరమని ముఖ్య కార్యదర్శి సూచించారు. కోనసీమ ప్రాంతం సర్క్యూట్ టెంపుల్ టూరిజం బీచ్ టూరిజం వంటి పర్యాటక రంగానికి అనువుగా ఉందని అదేవిధంగా కొబ్బరి ఆదారిత పరిశ్రమలు ఆక్వా రంగానికి ప్రసిద్ధి గాశీచిశీదన్నారు. రాజమ హేంద్రవరం విమానాశ్రయం విజయవాడ వంటి ప్రాంతాలకు తక్కువ కాలవ్యవధిలో చేరుకునేందుకు ఈ నాలుగు లైన్ల రహదారి చాలా ముఖ్య మన్నారు. స్థానిక ఎంపి గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ కోనసీమ వాసులకు నాలుగు లైన్ల రోడ్డు మార్గం ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు ఆ దిశగా ప్రభుత్వం, రోడ్డు మార్గం వెంబడి ఆస్తులు కలిగిన యాజమాన్యాలు పూర్తిగా సహకారం అందించాలని కోరారు. నష్టపరిహారాలను గరిష్టంగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందన్నారు. కోనసీమ ప్రాంత అవసరాలే ప్రాధాన్యతగా ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందిస్తూ నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి చేయూత నివ్వాలన్నారు. ఈ సమావేశం అనంతరం జాతీయ రహదారి 216 జు క్షేత్రస్థాయి పర్యటనకు ముఖ్య కార్యదర్శి అధికారులు బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రభుత్వ విప్, ముమ్మి డివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆర్డిఓ కె మాధవి,అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జాతీయ రహదారులు రీజనల్ ఆఫీసర్ జి.హరి కృష్ణ జాతీయ రహదారు లు కార్యనిర్వాహక ఇంజనీర్ (విశాఖపట్నం) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# పాదగయలో 'పిండ' రాజకీయాలు

## ● భక్తుల కంటతడి.. ● అధికారుల నిర్లక్ష్యం!



**పిఠాపురం, ( మనసులో మాట) ఫిబ్రవరి 22:** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పిఠాపురం శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం పాదగయ క్షేత్రం లో పిండ ప్రధానల విషయంలో ఇరు వర్గాల వివాదం తారాస్థాయికి చేరుకుంది. పిఠాపురంలో పితృ కార్యాలకు గొప్ప ప్రాశస్త్యం ఉంది. ఇక్కడ పిండ ప్రదానం చేస్తే పితృదేవతలకు స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అయితే, గత కొంతకాలంగా ఇక్కడి కుక్కుటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో చాత్తాద వైష్ణవ సంప్రదాయీయులకు, పురోహితులకు మధ్య సాగుతున్న ఆధిపత్య పోరు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తోంది.

**తెనాలి భక్తులకు చేదు అనుభవం**

తాజాగా ఆదివారం నాడు తెనాలి నుండి వచ్చిన ఒక కుటుంబానికి ఆలయ ప్రాంగణంలో చేదు అనుభవం ఎదురైంది. వారు వైష్ణవ ఆచారం ప్రకారం పితృతర్పణాలు నిర్వహిస్తుండగా, స్థానిక పురోహితులు అడ్డుకోవడంతో పూజా కార్యక్రమం మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో ఆ బాధితులు తీవ్ర మనస్తాపానికి గురై, మీడియాతో తమ ఆవేదనను వెళ్లబోసుకున్నారు. "సుదూర ప్రాంతాల నుండి భక్తితో వస్తే, దేవుడి సన్నిధిలో ఇలాంటి గొడవలు మా మనోభావాలను దెబ్బతీస్తున్నాయి" అని కంటతడి పెట్టారు.

**వివాదం వెనుక అసలు కథ**

ఆలయ పుష్కరిణి ఆవరణలో మాత్రమే వైష్ణవ సంప్రదాయం ప్రకారం పిండ ప్రదానాలకు అనుమతి ఉందని, ఉప ఆలయాల వద్ద లేదా అంతరాలయానికి సమీపంలో వీరికి అనుమతి లేదంటూ పురోహితులు వాదిస్తున్నారు. గత నెలలో కూడా ఇరు వర్గాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ వర్గం ఎక్కడ పూజలు నిర్వహించాలో స్పష్టమైన నిబంధనలు లేకపోవడం ఈ వివాదాన్ని 'పెను దుమారంగా' మారుస్తోంది.

**ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే ఇలా..**

ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులుగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తమ నియోజకవర్గంలోనే, అది కూడా అత్యంత పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి ఘటనలు జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల క్షేత్ర ప్రతిష్ట మసకబారుతోందని, వెంటనే డిప్యూటీ సీఎం కార్యాలయం జోక్యం చేసుకొని, దేవాదాయ శాఖ ద్వారా ఇరు వర్గాలకు ఒక నిర్దిష్టమైన ప్రణాళికను అందించాలని భక్తులు కోరుతున్నారు.

**అధికారులు, ప్రభుత్వ పెద్దలు మౌనం వీడాలి**

"సాక్షాత్తూ పితృదేవతల ముక్తి కోసం వచ్చే క్షేత్రంలో, భక్తుల కంటతడికి ఎవరు బాధ్యత వహిస్తారు? దేవుడి సన్నిధిలో భక్తి కంటే ఆధిపత్య పోరే ముఖ్యమా? ఈ వివాదం కేవలం రెండు వర్గాల మధ్య గొడవ మాత్రమే కాదు, వేలమంది భక్తుల విశ్వాసంపై జరుగుతున్న దాడి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు తమ 'మౌనాన్ని' వీడాలి. పవిత్రమైన పాదగయ క్షేత్రం వివాదాలకు వేదిక కాకముందే, ఒక నిర్దిష్టమైన సరిహద్దులను, నిబంధనలను ఖరారు చేయాలి. లేనిపక్షంలో, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఈ అరాచకానికి వ్యవస్థలే సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది. దైవ క్షేత్రంలో శాంతి నెలకొనాలి... భక్తుల కన్నీరు తుడవాలి. అప్పుడే ఈ పాదగయ క్షేత్రానికి అసలైన గౌరవం!"






లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో

## కళ్ళ జోళ్ళు పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** స్థానిక సింహాచల నగర్ లో వేంచేసియున్న శ్రీ వరహా లక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. శ్రీ మధుభయ వేదాంతాచార్య పీఠం ట్రస్టు శ్రీరంగం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన చందన యాత్ర మహోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో కళ్ళజోళ్ళు అవసరమైన 270 మందికి శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ట్రస్టు ఆలయ ధర్మకర్తలు కే సింహాచలం, కే నాగేశ్వరరావు చేతుల మీదుగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరాహ లక్ష్మీ నృసింహస్వామి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మెంబర్లు సూర్యకుమారి, రాపర్తి శ్రీదేవి, శిఘాకొల్లి సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద ట్రస్ట్ కు రూ. 60వేలు



**అయినవిల్లి మనసులోమాట ఫిబ్రవరి 22..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామం శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్న దాన ప్రసాద ట్రస్ట్ కు అమలాపురం వాస్తవ్యులు కొత్తపల్లి సునీల్ కుమార్ లక్ష్మీ శ్వేత దంపతులు కుటుంబ సమేతంగా అయినవిల్లి, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకొని రూ.60,616/- లు విరాళాన్ని అందజజేసారు. ఆదివారం స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించారు. వీరికి ఆలయ సిబ్బంది స్వామి వారి చిత్రపటాన్ని అందజేసినారు.

వాహనాలను నడుపుతున్న

## మైనర్లకు పోలీసులు కౌన్సిలింగ్



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 22..** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా ఐ పి ఎస్, ఆదేశాలు తో, రామచంద్రాపురం డి.ఎస్.పి రఘు వీర్ , రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ ఉత్తర్వుల మేరకు ఆత్రేయపురం ఎస్.ఐ.రాము,సిబ్బంది స్పెషల్ డ్రైవ్ లో భాగం గా ఆత్రేయపురం సెంటర్ నందు మైనర్ యువకులు వాహనాలు నడుపుతుంటే వారిని పట్టుకుని వారి యొక్క తల్లిదండ్రులకు ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ కు పిలిచి , కౌన్సిలింగ్ ఇచ్చి తగు జాగ్రత్తలు సూచించారు. మోటార్ వాహనాలకు సైలెన్సర్లు తొలగించి, ఆల్టర్నేషన్ చేసి మోటార్ వాహనాలు సౌండ్ వచ్చే విధంగా వాహనాలను నడిపిన, డ్రైవింగ్ లైసెన్స్, బండి రికార్డు, లేకుండా వాహనాలు నడిపిన ,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఉన్నా పార్క్ స్థలం లీజు పేరు ఆక్రమించిన రామచంద్ర మిషన్...

### కాలనీవాసులను పార్క్ లోనికి రానివ్వకుండా అడ్డుకుంటున్న వైనం



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కాకినాడ నగరం లో 4 వ వార్డ్ లో గల హౌసింగ్ బోర్డు కాలనీ ఉన్నా పార్క్ లో స్థానికుల ను రానివ్వకుండా వాళ్ల అవసరాల కోసం ఉపయోగించు కుంటున్న రామ చంద్ర మిషన్ ఆగడాలను కాలనీవాసుల్లో చర్చినియా అంశమైంది. ఆదివారం కాకినాడ శాంతి నగర్ లో హౌసింగ్ బోర్డు కాలనీ కి సంబంధించిన పార్క్ నీ అక్కడ జరుగుతున్న అన్యాయాన్ని చూసి కాలనీ కి అప్పగించాలని భారతీయ జనతా పార్టీ మీడియా ప్రతినిధి కెంగం హరి ప్రసాద్ డిమాండు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాలనీ కి సంబంధించిన స్థలం లో సగం స్థలం లో మెడిటేషన్ నడుపుతూ మిగతా సగం స్థలం లో కాలనీ అవసరాలకు అనుగుణంగా పార్క్ నీ అభివృద్ధి చేసేందుకు అప్పటి ఎన్ డి ఏ ప్రభుత్వం రామ చంద్ర మిషిన్ కు లీజు కు ఇవ్వడం జరిగింది అనివాపోయారు. కానీ అప్పటి నుంచి కాలనీ వాసులను లోపలికి రానివ్వకుండా గేట్ తాళాలు వేసేసారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం పైన ఎన్ని సార్లు మున్సిపల్ కమిషనర్ కి లేఖలు పెట్టిన ఉపయోగం లేదని కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారి కాలనీ లో ఉన్నా పార్క్ స్థలం న్ని తిరిగి ఇప్పించాలని లేదా కాలనీ కి పార్క్ ని అభివృద్ధి చేయాలని ఆ కాలనీ కి చెందిన కెంగం హరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోకిల నరసింహారావు, సాయిబాబు, సుబ్బారావు, వెంకటేష్ రామకృష్ణ, ఆనంద్ పాల్గొన్నారు.

నేడు యథావిధిగా

## 'మీ కోసం'

### రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "మీ కోసం" కార్యక్రమం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక), రెవెన్యూ క్లినిక్ నేడు (సోమవారం) యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల స్థాయిలలో కూడా "మీ కోసం", రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఆయా ప్రాంతాల్లో ఆర్డీవో లు, తహశీల్దార్లు ఆయా ప్రధాన కార్యాలయం నుంచి హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చన్నారు.

అర్జీదారులు తమ అర్జీలను నమోదు చేసుకోవడానికి వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి వంటి వివరాల కోసం 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) కు నేరుగా కాల్ చేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. నేటి అర్జీ స్వీకరణ కార్యక్రమం సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాత సహాయకులు, రిసెప్షన్ సిబ్బంది, సంబంధిత జిల్లా అధికారుల హాజరు తప్పనిసరి చేయాలని, డివిజన్, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు కావాలని సూచించారు.

పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించాలని, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు సమకూర్చాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

-భక్తి శ్రద్ధలతో కాకరపర్రులోని

## శ్రీ గంటాలమ్మ దేవి వాయు ప్రతిష్ఠ మహోత్సవం

- కాకరపర్రులో అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్
- త్వరలోనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చూస్తారని తెలిపిన మంత్రి దుర్గేష్



**నిడదవోలు (మనసులో మాట), ఫిబ్రవరి 22:** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో వశిష్ట నదీ తీరాన వెలసిన శ్రీ గంటాలమ్మ దేవి అమ్మవారి వాయు ప్రతిష్ఠ మహోత్సవాల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి దుర్గేష్ కి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఉత్సవాల్లో భాగంగా మంత్రి దుర్గేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిభావం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయన్నారు.

అమ్మవారి దర్శనం అనంతరం కాకరపర్రు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను ఆరా తీశారు. డ్రెయినేజీ నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి పనిలోనూ అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. "నిడదవోలు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. త్వరలోనే మరిన్ని నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం" అని ప్రజలకు మంత్రి దుర్గేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అనంత బాబు డ్రైవర్ హత్య కేసు లో సిట్ దూకుడు

### నలుగురు పోలీస్ అధికారులు సస్పెండ్ వేటు





**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22..** ఎం ఎల్ సి అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సిట్ దూకుడు పెంచింది. దీనిలో భాగంగా నలుగురు పోలీస్ అధికారుల పై సస్పెన్షన్ వేటు ని కూటమి ప్రభుత్వం వేసింది. 2022 లో అనంత ఉదయ్ భాస్కర్ (అనంతబాబు ) డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను హత్య చేసి డోర్ డెలివరీ చేసాడు అనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అనంతబాబు కేసులో లో పలువురు పోలీసులు అనంతబాబుకు పరోక్షంగా సహకరించారనే ఆరోపణ ఉన్నట్లు సిట్ దర్యాప్తు తేలినట్టు పేర్కొన్నారు. ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ అధికారుల పై సస్పెన్షన్ వేటు వేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఘటన జరిగిన సమయంలో కాకినాడ డిఎస్పీ గా పని చేసిన మురళీకృష్ణరెడ్డి సిఐ ఆకుల మురళీ కృష్ణ, ఎస్ఐ సతీష్ బాబు సస్పెన్షన్ చేసారు.

అనంతబాబు తో సన్నిహితంగా ఉన్న ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ భీమారావు పైనా సస్పెన్షన్ వేటు అధికారులు వేశారు. రెండు రోజుల క్రితం అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ ను ఏ2 గా చేరుస్తూ కోర్ట్ లో అనుబంధ ఛార్జ్ షీట్ సిట్ సమర్పించింది



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# విద్యార్థులూ.. ఆల్ ది బెస్ట్!

- టెన్షన్ వద్దు..ప్రశాంతంగా, చక్కగా పరీక్షలు రాయండి
- ఇంటర్ విద్యార్థులకు ముందస్తు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు నేటి (సోమవారం) నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి సమయానికి పరీక్షలకు హాజరై చక్కగా పరీక్షలు రాసి, విజయం సాధించాలన్నారు. మనసులో ఎటువంటి ఆందోళనా పెట్టుకోకుండా ప్రశాంతంగా, చక్కగా పరీక్ష రాయమని హితవు పలికారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వ్రాత పరీక్షల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్, సోలార్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు ఎస్పీ నరసింహ కిశోర్ తెలిపారు. బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, అభ్యర్థులు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా డీహెచ్ఎండీ, హెచ్ హెచ్ఎండీ లతో తనిఖీలు నిర్వహిస్తూ పరీక్షలు పూర్తయ్యే వరకు విధులలో ఉప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వ్రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును, కట్టుదిట్టమైన ఏర్పాట్లను జిల్లా పోలీసు వారు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ డీ నరసింహ కిశోర్ సూచించారు.

పరీక్షా కేంద్రాల వద్ద తప్పక ఈ క్రింది నియమ నిబంధనలు పాటించవలెను..అభ్యర్థులకు నిర్దేశించిన సమయం (ఉదయం 8.30 గంటలకు) లోపు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. అభ్యర్థుల సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించబడవు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వెయ్యాలి. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయి. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయరాదని ఎస్పీ నరసింహ కిశోర్ హెచ్చరించారు.

# కిర్లంపూడిలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ముద్రగడ గిరిబాబు





**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 22..** శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముద్రగడ చినబాబు, గణేశుల రాంబాబు,గణేశుల లక్ష్మణరావు, పెంటకోట నాగబాబు,ఐ.జి ఇబ్రహీం, ముద్రగడ సుదీప్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు మిగిలిపోయే కార్యక్రమాలు చేస్తున్నాం

- ఎమ్మెల్యేగా నాకు వచ్చిన అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా
- విద్యార్థుల కోసం పాఠశాలలకు మౌలిక వసతులపై దృష్టి పెట్టాం
- రౌండ్ టేబుల్ సంస్థ సహకారంతో పాఠశాల భవన నిర్మాణం
- దాతల సహకారంతో నగరంలో విస్తృతంగా కార్యక్రమాలు
- 11వ డివిజన్ శ్యామలాంబ హైస్కూల్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో భాగంగా పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు మిగిలిపోతాయన్నారు. రౌండ్ టేబుల్ ఆర్గనైజేషన్ అలాగే దాతల సహకారంతో 11వ డివిజన్లోని అక్షర శ్రీ స్కూల్ సమీపంలో రూ. 40 లక్షలతో నిర్మించనున్న శ్యామలాంబ అప్పర్ ప్రైమరీ స్కూలుకు ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే వాసు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పుస్తకాల మీద, చివరకు చిక్కీల మీద కూడా వైసీపీ వారు స్టికర్లు వేసుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో తమ ఫోటోలు కాకుండా సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యా మిత్ర అని వేశామని ఆయన చెప్పారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టినట్లు ఎమ్మెల్యే వాసు వివరించారు. మోరంపూడి రోడ్డు క్రాస్ చేసి వెళితే పిల్లలకు ఇబ్బంది అని తల్లిదండ్రులు మదనపడుతున్న సమయంలో శ్యామలాంబ అప్పర్ ప్రైమరీని హైస్కూలు స్థాయికి మార్చుకున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ. 20 లక్షలతో మోరంపూడి దగ్గర ఒక కంపెనీ సీఎస్ఆర్ నిధులతో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. అలాగే ఈ స్కూలుకి అప్ గ్రేడ్ అయ్యాక భవనం సరిపోదని గమనించి స్థలం గుర్తించామని, ఇక్కడ భవనం కడితే మరో 100 సంవత్సరాలు పిల్లల అవసరాలను తీరుస్తుందని భావిస్తున్నామన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా గతంలో ఎవరకు రాని అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాతల సహకారంతో చేపట్టానని, ఇది మరువలేని కీలక కార్యక్రమంగా ఎమ్మెల్యే వాసు చెప్పారు. రౌండ్ టేబుల్ ఆర్గనైజేషన్ సభ్యులు డాక్టర్ తరుణ్, డాక్టర్ సందీప్, డాక్టర్ సూర్య, డాక్టర్ వరుణ్ జెట్టి, డాక్టర్ శ్రీనివాస్ రాజ్ తదితరులు రూ. 25 లక్షలు సాయం ప్రకటించారని, మిగిలిన రూ. 15 లక్షలు కొంటి ప్రాడి రాజేంద్రప్రసాద్ దాతల ద్వారా సమకూరుస్తామని చెప్పారని ఆయన అన్నారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా ఉంటుందని, ఇక్కడ చదివిన వాళ్ళు ఉన్నత స్థితికి వెళ్లాలని ఎమ్మెల్యే వాసు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, విద్యా శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పాలిట కల్పవల్లి మాతృశ్రీ ఊడుగులమ్మ తల్లి ఆలయం వద్ద

# అన్నసంతర్పణ



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22 :** రైతుల పాలిట కల్పవల్లి, భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి గా పూజలందుకుంటున్న మాతృశ్రీ ఊడుగులమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం అన్నసంతర్పణ నిర్వహించారు. గోకవరం నుండి రంపయర్రంపాలెం వెళ్లే రహదారిలోని పెద్ద కాలువ వంతెన వద్ద కొలువై ఉన్న మాతృశ్రీ ఊడుగులమ్మ తల్లి ఆలయం వద్ద రైతుల సౌజన్యంతో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణ లో అత్యధిక సంఖ్యలో భక్తుల పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రజల ఆరోగ్యం రిత్యా జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్లు

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

- కాకినాడ జిల్లా వాసులు విజ్ఞప్తి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కాకినాడ నగరంలో పలు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, వీధిల్లో ఉన్నా ఆహార పదార్థాల విక్రయశాలల్లో పరి శుభ్రత లోపాలు కొట్టేచినట్లు కనబడుతున్న అధికారులకు మాత్రం కూడా లేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా ఫాస్ట్ ఫుడ్డు సెంట్రల్ తో పాటు బ్యాకరీ లో ఎగ్ పప్పు వంటి పదార్థాలలో నిల్వ ఉంచిన గుడ్లను వేయడంతో ఆహార పదార్థాలు పాసి వాసనతో వినియోగదారుల ఆరోగ్యం పాడవుతుంది అంటే మీ ఇష్టం ఉంటే తినండి లేకపోతే పొండి అంటూ విక్రయశాల యజమాన్యం వినియోగదారులపై ధ్వజమెత్తుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు తరచూ తనిఖీలు నిర్వహించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. క్రమం తప్పకుండా తనిఖీలు జరగకపోవడం వల్ల వినియోగదారుల ఆరోగ్యం ప్రమాదం లో పడే అవకాశం ఉందని ఆరోపిస్తున్నారు.

ప్రత్యేకంగా గడువు ముగిసిన పదార్థాల వినియోగం, అపరిశుభ్రమైన వంటగదులు, తాగునీటి నాణ్యతపై అనుమానాలు, అలాగే లైసెన్స్ వివరాలు ప్రదర్శించకపోవడం వంటి అంశాలు పలుచోట్ల కనిపిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి కఠిన చర్యలు కనిపించడంలేదని ప్రజలు చెబుతున్నారు.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ ఏ ఐ ) నిబంధనల ప్రకారం ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలి. వంటగది పరిశుభ్రత, సరైన నిల్వ విధానం, గడువు ముగిసిన పదార్థాల వినియోగ నిషేధం వంటి ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి. వీటి విషయం లో నిబంధనలు పాటించకుండ, వాటిని ఉల్లంఘన జరిగినట్లు తేలితే జరిమానాలు, లైసెన్స్ రద్దు వంటి క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంది. కానీ మామూలు మత్తులో అధికారులు మునుగుతూ తేలుతూ ఉండటం వల్ల ఏ నెలలో వారికి వచ్చే థాయిలాలను బట్టి అధికారులు తనిఖీలు నిర్వహించుకోకుండా నెలకి తమ టార్గెట్ పూర్తి చేసుకునేందుకు ముందుగానే సమాచారం అందించి ఏవో చిన్న చితగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు. బాధ్యత గల ప్రభుత్వ అధికారులు తప్పనిసరిగా కాకినాడ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా సంబంధిత శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వినియోగదారుల సంఘాలు సూచిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం ముందుగా తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలి కాకినాడ నగర వాసులతో పాటు జిల్లా వాసులు కూడా కోరుతున్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## గొల్లపాలెం, కాజులూరు, కుయ్యేరు ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి




**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 22..** పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ. ఈ పరీక్షల ఫలితాలపై వారి ఉన్నత విద్యా అవకాశాలు ఆధారపడి ఉంటాయి. అందువల్ల పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత విధానం అత్యంత ముఖ్యమైనవి. ఈ నేపథ్యంలో గొల్లపాలెం, కాజులూరు, కుయ్యేరు ప్రాంతాల ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గత విద్యా సంవత్సరంలో కొన్ని ప్రాంతాల్లో పరీక్షల సమయంలో చీటింగ్, స్లిప్పులు పంపిణీ , చూచి రాతలు వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటువంటి అక్రమాలు నిజాయితీగా చదివే విద్యార్థులకు అన్యాయం చేస్తున్నాయి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే పరీక్షా హాళ్లలో జరిగే ప్రతి చర్యను పర్యవేక్షించడం సాధ్యమవుతుంది. దీనివల్ల ఎటువంటి అక్రమాలకు అవకాశం లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించవచ్చు.

పరీక్షలను నిర్వహించే ఆంధ్రప్రదేశ్ సెకండరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధికార సంస్థలు కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి. సీసీ కెమెరాల ద్వారా పరీక్షా కేంద్రాల భద్రత పెరుగుతుంది. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు తలెత్తితే రికార్డులను పరిశీలించి నిజానిజాలు తెలుసుకోవచ్చు.

సీసీ కెమెరాలు ఉండటం వల్ల విద్యార్థులు క్రమశిక్షణతో పరీక్షలు రాయడానికి ప్రోత్సాహం పొందుతారు. అలాగే పర్యవేక్షకులు కూడా తమ బాధ్యతలను మరింత జాగ్రత్తగా నిర్వహిస్తారు. ఇది మొత్తం పరీక్షా వ్యవస్థకు మేలు చేస్తుంది.అందువల్ల గొల్లపాలెం, కాజులూరు, కుయ్యేరు ప్రాంతాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకోవడం సముచితమని వారు అభిప్రాయపడుతున్నారు.



# రజక చైతన్య సంఘం అధ్యక్షుడిగా సాంబమూర్తి

**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 23;** పెదపూడి మండలం రజక చైతన్య సంఘం అధ్యక్షుడిగా పెదపూడి గ్రామానికి చెందిన దేవగుప్తాపు సాంబమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పెదపూడి మండలం గండ్రేడులో మండల శాఖ ఎన్నికలను అనపర్తి నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా మన మూలంపాక వీరబాబు (గండ్రేడు), కార్యదర్శిగా దాంగేటి మహేష్ (సహపురం) సహాయ కార్యదర్శిగా తెల్లాకుల సుబ్రహ్మణ్యం (కాండ్రేగుల), కోశాధికారిగా పచ్చిపాల వీరభద్రం (పైన) రజక ఫెడరేషన్ డైరెక్టర్లుగా ఎడివి మెంటారావు కార్యవర్గ సభ్యులుగా మురముల్ల వెంకన్న, వాడపర్తి బాబి, ఏలుచూరి మణికంఠ, కన్నూరు స్వామి, దేవగుప్తాపు సత్యరాజు అంగర శ్రీనివాస్ దారప్పకొండ వీరన్న మురముల్ల గంగాధరం, కొల్లగొటి ఏసు, కలిదిండి వెంకటరత్నం ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు కాకినాడ రామారావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. రజకుల అభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షులు దేవగుప్తాప సాంబమూర్తి తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రజక చైతన్య సంఘం సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## గుర్రంపాలెం సగరపేట రామాలయంలో ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన

# మహా అన్న సమారాధన



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కురుక్షేత్రంలో మయూరధ్వజుని త్యాగానికి ప్రతిరూపమే ఆలయాల ముందున్న ధ్వజ స్తంభం అని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుర్రంపాలెం సగర పేట రామాలయం లో ఘనంగా ధ్వజస్తంభం(పెరుమాళ్ళ స్థంభం) ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ పాల్గొని ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేసి సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం 6000 మందికి మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు,దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, దాట్ల సూర్యనారాయణ రాజు, పోంద్రు బాలనాగు, పడాల వీర వెంకట సత్యనారాయణ, పీలా మహేష్ , గుర్రం మహాలక్ష్మి, నక్క వెంకటేశులు, గండికోట రామస్వామి, తంగేళ్ల నాగరాజు, నక్క శ్రీనివాస్, నక్కా ప్రసాద్, పిండి సత్తిబాబు, యాడల చిరంజీవి, గాది నాగరాజు,, కలిదిండి శేఖర్ రాజు, చిత్రపు బాబు, పడాల రాంబాబు, పడాల బాలాజీ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుర్రంపాలెం పంచాయతీ కీ

# నూతన స్వచ్ఛ రథం టాక్టర్

- ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 22..** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద చేపడుతున్న వివిధ పనుల ద్వారా వృత్తాకార ఆర్థిక వ్యవస్థను పునర్నిర్వచిస్తున్నామని, గ్రామాలు శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యంగా ఉండాలని దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛంధ్ర తీసుకువచ్చాయని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. జగంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ కి స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పంచాయతీకి స్వచ్ఛ రథం నూతన టాక్టర్ ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటా చెత్త సేకరణ కోసం ఉద్దేశించిన పుష్ కార్టులు, ఈ-ఆటోలను కూడా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తున్నారని. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో 100 శాతం మేర ఇంటింటా చెత్త సేకరణ జరిగే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారని ఇళ్లలో పనికిరాని వస్తువులను స్వచ్ఛ రథాల ద్వారా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతుందని దీనివల్ల ప్రజలు రోడ్లపై చెత్త పడేయకుండా ఉంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ రథాల విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్నామని, తద్వారా ఇంటి వద్దనే 100 శాతం చెత్తను సేకరించవచ్చున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను నిర్ణీత సమయం కంటే ముందే అమలు చేసి సూపర్హిట్ చేశామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, దాట్ల సూర్యనారాయణ రాజు, పీల మహేష్, పడాల రాంబాబు, పడాల ఈశ్వరరావు, పడాల బాలాజీ, పడాల విష్ణుమూర్తి, కురం దాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నిత్య చైతన్య శీలి ఎస్వీ రాఘవేంద్రరావు

- సహస్ర చంద్ర దర్శన పుస్తకావిష్కరణ సభలో పలువురు ప్రశంసలు
- పద్య కవిత తిలక ఎస్వీ రాఘవేంద్ర రావు నిత్య చైతన్య శీలి అని కొనియాడిన వక్తలు
- ఘనంగా రాఘవేంద్రరావు సహస్ర చంద్ర దర్శన మహోత్సవం, ఆయన రచించిన 12 పుస్తకాల ఆవిష్కరణ సభ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** రాజమహేంద్రవరం నగరంలోని వై జంక్షన్ వద్ద గల ఆనం రోటరీ హాల్ లో ఆదివారం సాయంత్రం పద్య తిలక ఎస్వీ రాఘవేంద్రరావు సహస్ర చంద్ర దర్శన మహోత్సవం ఎందరో సాహితీ రంగ ప్రముఖులు, పండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి సాహితీ గౌతమి అధ్యక్షుడు ఓఎన్జీసీ విశ్రాంత సీజీఎం పీ విజయకుమార్ అధ్యక్షత వహించారు. కేంద్రీయ విద్యాలయం విశ్రాంత ఆచార్యుడు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, మహా మహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి వేదాశీస్సులు అందజేశారు. ఇదే సభలో 'పద్యకవి తిలక' డాక్టర్ సంగాడి వీర రాఘవేంద్రరావుచే రచింపబడిన 12 అమూల్య పుస్తకాలను ప్రముఖులు ఆవిష్కరించారు. 'ఉగ్రశాంతి' (పద్యఖండ కావ్యం), 'కరోనా కథ' (పద్య కావ్యం), 'పుడమి తల్లి' (పద్య కావ్యం), 'శ్రీవారి బ్రహ్మోత్సవాలు-వాహన వైభవాలు' (ప్రత్యక్ష వ్యాఖ్యానం), 'ద్రాక్షారామ క్షేత్ర సాహిత్య సమీక్ష' (పీహెచ్డీ), 'కబీరు బోధనామృతము' (కబీరు దోహాలకు ఆటవెలదులలో అనువాదము- భావార్థోదాహరణ సహితము), 'ఆకాశవాణి' (ప్రసంగఝరి),
'ప్రసంగ తరంగిణి' - ప్రథమ భాగము (వ్యాస సంపుటి), ప్రసంగ తరంగిణి-ద్వితీయ భాగము (వ్యాస సంపుటి), 'గోష్ఠి పత్ర స్రవంతి', సాహితీ మంజూష, 'మన సిక్కిం' రచనలను అతిథులు ఆవిష్కరించారు. సినీ గేయ రచయిత రసరాజు, డాక్టర్ అరిపిరాల నారాయణ రావు, కడిమెళ్ల వరప్రసాద్, ధూళిపాళ మహాదేవమణి, ఎస్వీ గంగిరెడ్డి, తాతా సందీప్ శర్మ, తలారి వాసు, బీహెచ్ వీ రమాదేవి, ఓలేటి బంగారేశ్వర శర్మ, మధునామూర్తి, సాధనాల వెంకట స్వామి నాయుడు, కృష్ణంరాజు, ప్రయాగ సుబ్రహ్మణ్యం తదితరులు పుస్తకా విష్కరణ, సమీక్షలో పాలుపంచుకున్నారు. ఎస్ రవికిషోర్ ప్రారంభ ప్రార్థన చేశారు. ఏవీవీఎస్ కామరాజు, పరస జగన్నాధరావు, నూజెళ్ళ సూరిబాబు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కరటూరి మృతితో సీనియర్ నేతను కోల్పోయాం

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 22..** ఆత్రేయపురం మండలం అంకంపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ర్యాలి సొసైటీ మాజీ ఛైర్మన్ కరుటూరి కృష్ణమూర్తి మృతి పట్ల ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భౌతికకాయంపై టిడిపి జెండాను కప్పి నివాళులు అర్పించారు.పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 1987లో ర్యాలి సొసైటీ అధ్యక్షునిగా సొసైటీని రైతులకు దగ్గర చేశారన్నారు. పితృవియోగంతో బాధపడుతున్న ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావును, సోదరుని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.

# నూజివీడు లో రజక సంఘ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి



**ఏలూరు జిల్లా,నూజివీడు, ఫిబ్రవరి 22 (మనసులో మాట)..** బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి అత్యంత రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుం దని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పేర్కొన్నారు. నూజివీడు లోని స్థానిక పాతపేటలో రూ. 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న రజక సంఘం కమ్యూనిటీ హాల్ కు ఆదివారం రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి ముఖ్య అతిధిగా పాల్గొని, స్థానిక నాయకులు, అధికారులతో కలసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్ద పీటను వేస్తూ వారి ఆకాంక్షలు తీర్చేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు.రజకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారి అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రూ. 57.67వేల కోట్లు కేటాయించిందన్నారు. నూజివీడు నియోజకవర్గం లో నేడు రూ. 25 లక్షల రూపాయలతో రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా 7వ వార్డులో రూ. 50 లక్షల రూపాయలతో బీ సి, కమ్యూనిసటీ హాల్, కాపు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని మంత్రి పార్ధ సారధి అన్నారు. నవీన పద్ధతులలో సాంకేతికంగా రజకుల వృత్తికి ప్రభుత్వం సహకారం అందించుడం, రజకుల ఏరియాల్లో కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# వైసీపీ ఎమ్మెల్సీలను బర్తరఫ్ చేయాలి...

## సభ గౌరవాన్ని కాలరాసారు - కలియుగ దైవాన్ని అగౌరపర్చారు - ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు




**మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 22..** వైసీపీ ఎమ్మెల్సీలను బర్తరఫ్ చేయాలి. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట టిడిపి కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ గౌరవాన్ని కాలరాసారనీ విమర్శించారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నీ అగౌరపర్చారనీ పేర్కొన్నారు. ఈ అపచారానికి జగన్ లెంపలు వేసుకోవాలన్నారు.
సాక్ష్యాత్తు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరున్ని అవమానించిన వైసీపీ ఎమ్మెల్సీ లను రాష్ట్ర గవర్నర్ బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరునీ తో పెట్టుకున్న వారెవరూ బట్టకట్టలేరని పేర్కొన్నారు. ఖచ్చితంగా దీని పర్యావసనాన్ని అనుభవిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా నష్టపోయారని అన్నారు. భవిష్యత్ లో ఇంకా నష్టపోవడం ఖాయమన్నారు. భగవంతుని శిక్ష నుండి తప్పించుకోవడానికి వారికి ఒకే ఒక దారి ఉందన్నారు. గతంలో భారత మాజీ రాష్ట్రపతి జైల్ సింగ్ ఇలాంటి తప్పిదమే చేసి అందుకు ప్రాయశ్చిత్తంగా ఒక రోజంతా గురుద్వార్ వద్ద భక్తుల బూట్లు పాలిష్ చేశారన్నారు. అదే విధంగా జగన్ మోహన్ రెడ్డి దగ్గర లో ఉన్న ఏదైనా ఒక వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వెళ్ళి రెండు లెంపలు వాయించుకుని హిందువులు అందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
శాసన మండలి కి వైసీపీ ఎమ్మెల్సీలు కాళ్లకు జోళ్ళు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫోటోలు పట్టుకుని ఆయన్ని ఒక వస్తువులా చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మహాపాపమని పేర్కొన్నారు. సభ గౌరవాన్ని వైసిపి ఎమ్మెల్సీలు మంటగలిపారన్నారు. మొదటి నుండి జగన్ ఆధ్వర్యంలోని వైసీపీ నేతలు వెంకటేశ్వరునిపై అపనమ్మకమే ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనతో రాష్ట్ర ప్రజలంతా వైసీపీ నేతల వ్యవహారశైలి నీ గమనించారన్నారు. ఎవరైనా తిరుపతి ప్రసాదాన్ని చేతికి ఇస్తే కాళ్ళకు వున్న చెప్పులు తీసివేసి ప్రసాదాన్ని కళ్ళకు హద్దుకునీ తింటామన్నారు. అలాంటిది కాళ్లకు జోళ్ళు, షూలు వేసుకుని ఆయన చిత్ర పటాన్ని ప్రదర్శించి ఆయనను ఒక వస్తువులా చూశారన్నారు. మొదటి నుండి వారు హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తూనే ఉన్నారన్నారు. లడ్డూ ప్రసాదం లో కల్తీ జరిగిందనే వాస్తవాన్ని సాక్ష్యాత్తు గత టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నే ఒప్పుకున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ వైసీపీ నేతలు కుంటి సాకులు వెతుకుతున్నారే తప్పితే చేసిన తప్పు సరిదిద్దు కోవడం లేదన్నారు. పరకామణి లో చోరీ జరిగితే దాన్ని జగన్ చిన్న నేరమే కదా అని చులకన చేసి మాట్లాడటం భగవంతునిపై వారికున్న చిన్న చూపుకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చా నాగు, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు వాదా ప్రసాదరావు, మండపేట మండల మాజీ టీడీపీ అధ్యక్షులు యరగతపు బాబ్జి లు పాల్గొన్నారు.

# ఎస్. తిమ్మాపురంలో పల్లె నిద్ర కార్యక్రమం

## - పాల్గొన్న కిర్లంపూడి ఎస్.ఐ జి. సతీష్






**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కిర్లంపూడి మండలం ఎస్ తిమ్మాపురం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ మరియు సిబ్బంది తో నిర్వహించడం జరిగింది.

**ఏపీ పోలీస్ శక్తి యాప్ మీద అవగాహన..**

మహిళల మరియు చైల్డ్ ల భద్రత, భరోసా,దైర్యం.ప్రతి స్త్రీకి కవచం వంటి రక్షణ శక్తి యాప్.మహిళల చేతిలో పాశుపతాస్త్రం శక్తి యాప్ **ఆప్షన్స్ పై క్లిక్ చేస్తే చాలు నిమిషాల్లో పోలీసు రక్షణ..**

భద్రతతో కూడిన ప్రయాణానికి (సేఫ్ ట్రావెల్ ఆప్షన్) ఎంచుకుంటే చాలు.హ్యాండ్ గచ్చర్ ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకుంటే మీట నొక్కలేని పరిస్థితుల్లో ఉన్నా సరే ఫోన్ అటు ఇటు గట్టిగా (షేక్ ట్రిగ్గర్) పోలీస్ కంట్రోల్ రూమ్ కి సమాచారం అందిస్తుంది

**సైబర్ మోసాలపై అవగాహన..**

మోసగాళ్ల మాయమాటలు నిజమని నమ్మకండి సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు నమ్మి విలువైన వస్తువులు తక్కువ ధరకు వస్తున్నాయని ,డబ్బు చెల్లించి మోసపోకండి.సోషల్ మీడియాలో వచ్చే లింకులు ,ఏపీకె ఫైల్స్ క్లిక్ చేయకండి.మీ బ్యాంక్ ఖాతా డెబిట్ మరియు క్రెడిట్ కార్డుల వివరాలు ఎవరికీ తెలియ జేయకండి.లైక్ చేస్తే ,షేర్ చేస్తే రివ్యూలు ఇస్తే డబ్బులు ఇస్తామని మాయమాటలు చెబుతారు మోసపోకండి.డిజిటల్ అరెస్ట్ చట్టంలో ఎక్కడా అనేది చట్టం లో ఎక్కడా లేనేలేదు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకండి.సైబర్ నేరగాళ్ల విషయంలో నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండండి.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే ప్రసంగాలను ఎవరికి ఫార్వర్డ్ చేయవద్దు,అసభ్య, అభ్యంతరకర పోస్టింగు లను పెట్టొద్దు.క్రికెట్ బెట్టింగులు, ఆన్లైన్ గేమ్స్ జోలికి వెళ్ళవద్దు.

**డ్రగ్స్ వద్దు బ్రో..**

యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలు, పానీయాల జోలికి వెళ్లకుండా గ్రామస్తులు అందరూ సహకరించాలి. అనుమానస్తులు ఉంటే వెంటనే సమాచారం అందించాలి.ముందస్తు సంబంధిత డిపార్ట్మెంట్ ల అనుమతి లేకుండా గ్రామంలో ఎటువంటి విగ్రహాలు పెట్టరాదు.రోడ్డు ప్రమాద నివారణ కోసం ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం , అ జాగత్త విడిచిపెట్టి హెల్మెట్ ధరించి సెల్ఫోన్ డ్రైవింగ్ లేకుండా త్రాగి వాహనాలు నడప కుండా నెమ్మదిగా వెళ్ళవలెను.
గ్రామంలో ఎటువంటి బాల్య వివాహాలు జరగకుండా చూడవలెను.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై జి . సతీష్ మరియు సిబ్బంది , గ్రామ పెద్దలు నామసాని నాగేశ్వరరావు, సోము నారాయణరావు, గండికోట నాగేశ్వరరావు, గాది దొరబాబు మరియు ఇతర పెద్దలు పాల్గొన్నారు

# జగన్ ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ సంఘీభావం...



**మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 22..** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలంటూ క్రైస్తవ సోదరులు రాష్ట్ర ఇంటెలెక్చువల్ విభాగం కార్యదర్శి కొడమంచిలి హరీష్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టిన సంగతి విదితమే. రావులపాలెం లో వైసీపీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర గుణదల వరకు సాగనుంది. వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో మూడవరోజు ఏలూరు సమీపంలో సాగుతున్న ఈ యాత్రలో పాల్గొన్నారు. గుణదల వరకు పాదయాత్ర చేయనున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, వైఎస్ జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పును గుర్తు చేస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. కూటమి పాలంలో ప్రజలు విసుగు చెందారని రాబోయేది మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని సుధాకర్ అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో 2029లో మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమల్ల రాజు ఖండవిల్లి వీర్రాజు పలివెల చిన్న తాతపూడి రాజేష్ శర్మ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

- ఎటువంటి కేసుల్లో తలదూర్చినా ఉపేక్షించేది లేదు: ఎస్పీ
- ఎస్పీ ఆదేశాలపై జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రౌడీ షీటర్లకు, గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ లకు సంబంధిత ఎస్.హెచ్ఓ ల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అందరూ సత్ ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి కేసుల్లో ఇన్వాల్వ్ అయినా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అటువంటి వారిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటామని, పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎవరూ కూడా గంజాయి సేవించడం గాని, విక్రయించడం గానీ చేయరాదన్నారు. గంజాయి వివిధ మానసిక, శారీరిక ప్రభావాలను కలిగి ఉంటుందని, వీటిలో మానసిక స్థితి సమయ భావం, ఏకాగ్రత, స్వల్పకాలిక జ్ఞాపకశక్తి బలహీనపడటం జరుగుతుందన్నారు. బలహీనమైన శరీర కదలికలు ఉంటాయన్నారు. కావున ఎవరు ఇటువంటి దురలవాట్లకు గురికావద్దని ఎస్పీ డీ నరసింహ కిశోర్ హితవు పలికారు.

## మధురస్మృతులను నెమరు వేసుకుంటూ..

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 50 ఏళ్ల అనంతరం కలుసుకున్న తాళ్లరేవు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు




**తాళ్లరేవు (మనసులో మాట), ఫిబ్రవరి 22:** వారంతా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా దూర ప్రాంతాలలో ఉన్నారు. అయితే వారి బాల్యం గుర్తుకు వచ్చి వారంతా తాము చదువుకున్న పాఠశాలలోనే కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న తడవుగానే నెలరోజుల లోపులోనే ఎక్కడెక్కడ ఉన్నవారందరినీ ఒక చోటకు చేరి ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. తాళ్లరేవు శ్రీమతి నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-78వ సంవత్సరంలో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులందరూ సుమారు 50 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకున్నారు. ఒరేయ్ ఏంచేస్తున్నావు. ఎక్కడ ఉంటున్నావు.. పిల్లలు ఎంతమంది. ఏం చదువుతున్నారు అంటూ ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు. చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. కోరంగి బయోడైవర్సిటీ కాంప్లెక్స్లో వారంతా కలిసి ఆట పాటలతో, ఆనందంగా గడిపారు. తోటి స్నేహితులతో కలిసి కబుర్లు చిప్పుకుంటూ బోజనాలు చేసారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజు మాస్టారు, నామన రాముకుమార్. సామా సూర్యప్రకాష్, పొన్నాడ విశ్వేశ్వర బైరవమూర్తి(చంటి), పొన్నాడ పేరయ్య రాజబాబు. దెందుకూరి వీరభద్రరాజు, బాలాంత్రపు శ్రీను, కర్నేపల్లి శర్మ. పెన్మెత్స వర్మ, భూసారపు పద్మారావు, గనిశెట్టి రామకృష్ణారావు, దంతులూరి నీలాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22..** ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆదివారం శాసనసభ్యులు వారి స్వగ్రాహం జగన్నాధపురం నందు లక్ష్మీ డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికుల ముగ్గురు కుటుంబాలకు, వినాయక డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికుల ఇద్దరు కుటుంబాలకు శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేతుల మీదుగా లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ యాంకరేజ్, డీప్ వాటర్ పోర్ట్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులు ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సదుపాయంతో పాటు, యూనియన్ ద్వారా ప్రతి కార్మికుడు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించి మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని కొండబాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో లేబర్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ గదుల సాయిబాబా, లక్ష్మీ డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, వినాయక డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఓలేటి పాండురంగడు, బలుసాడి శ్రీను, పాలెపు దుర్గారావు, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుల సంఘం.. హోప్-4 స్పందన...




కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22.. తమ సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కాకినాడ శ్రీ రామకృష్ణ సేవా సమితిలోని వివేకానంద సమావేశ మందిరంలో 50 మంది పౌష్టికాహార లోపం గల చిన్నారులకు మరియు పెద్దలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు ప్రవాసంధ్రులు శ్రీరంగవజ్జుల సదాశివమ్, గిరిజ దంపతులు విశిష్ట అధితుల పాల్గొని ఈ కిట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవాసమితి ద్వారా సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు వారిరువురూ సంతోషం వ్యక్తం చేస్తూ ఇటువంటి మరిన్ని కార్యక్రమాలకు తమ సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు వి . ఎల్ గాంధీ మేజర్ కర్రి రాజు, సైంటిస్ట్ లంక హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు. కిట్స్ అందుకున్న లబ్ధిదారులు హోప్ 4స్పందన సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత

### ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 22.. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత, మనోధైర్యం లభిస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం మొదలైన ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. కమిటీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఏకాదశ బ్రహ్మోత్సవాలు ప్రారంభంలో పాల్గొనడం ఆనందంగా ఉన్నారు. బ్రహ్మాండనాయకుడైన స్వామి ఆలయాన్ని అద్వితీయంగా నిర్మించి, నాటి నుంచి తిరుమలలో నిర్వహించిన మాదిరిగా ఇక్కడ కూడా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తూ ఉండటం, ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో 120 మంది వరకూ గోవిందమాల ధరించి బ్రహ్మోత్సవాల నిర్వహణలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. 11సంవత్సరాలుగా స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న పాతపాటి సోదరుల కృషిని ప్రశంసించారు. పాతపాటి నాగరాజు, రామాంజనేయరాజు, సత్యనారాయణరాజు సోదరులు హైదరాబాదులో ఉంటున్న తమ స్వగ్రామమైన ఆత్రేయపురంలో సైతం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలనే సంకల్పంతో ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా చేస్తున్నారని పాతపాటి సోదరులను అభినందించారు. ఆత్రేయపురం లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కరుణ అందరిపై ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, కొసంపూడి రామకృష్ణరాజు, గనిశెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీల అభివృద్ధి కూటమితోనే సాధ్యం

### - అయేషా మసీదులో ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** ముస్లిం మైనారిటీల అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 43వ డివిజన్ మల్లికార్జున నగర్‌లోని అయేషా మసీదులో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, ముస్లిం పెద్దలు ఖాన్ బాషా, కంటిపూడి శ్రీనివాస్, ఆయేషా మసీదు కమిటీ సభ్యులు తదితరులతో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు ముస్లింల ప్రార్థనల్లో పాల్గొని అల్ సమి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లాతో కలిసి ఇఫ్తార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ అన్ని మతాలను ఏకం చేసేదే ఈ పవిత్రమైన ఇఫ్తార్ విందు అన్నారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాసం, ప్రార్థనలు మనల్ని ఆత్మ విశ్వాసం, కరుణ, సోదరత్వం వైపు నడిపిస్తాయన్నారు. రంజాన్ మనకు బోధించే సత్యం ఏమిటంటే... మనం అందరూ ఒకే దేవుని సృష్టులం, భగవంతుని మార్గంలో ఐక్యంగా నడవాలని సూచిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈ సోదరత్వాన్ని పెంచుతోందని, మతం, కులం, మతపరమైన విభేదాలను మరచి, పేదలు, రైతులు, యువత, మహిళల అభివృద్ధికి కృషి చేస్తుస్తోందన్నారు. ఈ రంజాన్ రాష్ట్రంలో శాంతి, సమృద్ధి, ఐక్యతను తీసుకువస్తుందని నమ్ముతున్నామన్నారు. తన సోదరులైన ముస్లిం మైనారిటీలంతా ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నాను అన్నారు. కాగా నగరంలోని పలు మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. అలాగే 2014 - 2019 మధ్యలో నగరంలోని మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి వివిధ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ జీవోల తీసుకురాగా అటు తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాటిని విస్మరించారని విమర్శించారు. నగరంలోని మసీదులు, షాదీ ఖానాలకు, ముస్లిం బరియల్స్ కు ఇప్పటికే కమిటీలు నియమించినట్టు తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాల్లోనూ ముస్లింలతో కలసి ముందుకు నడుస్తామని, వారికి అండగా ఉంటామన్నారు. మత సామరస్యాన్ని కాపాడటమే కాకుండా అన్ని విధాలుగా ముస్లిం మైనారిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముస్లింల అభివృద్ధికి కృషి చేసింది ఒక్క తెలుగుదేశం మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి గట్లను శుభ్రం చేసిన నావెల్ స్టాఫ్, విద్యార్థులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** రాజమహేంద్రవరం గౌతమీ ఘాట్, కోటిలింగాల ఘాట్ లను ఆదివారం ఉదయం (బీచ్ - రివర్ బాంక్ క్లీనప్ డ్రైవ్) లో భాగంగా లెఫ్టినెంట్ కమాండర్ అజయ్ యాదవ్, (కమాండింగ్ ఆఫీసర్ 6 నావెల్ యూనిట్ కాకినాడ) పర్యవేక్షణలో 18 (ఏ) బీఎన్ బాయ్స్ క్యాడెట్స్ 50 మంది, 3(ఏ) జీబీఎన్ క్యాడెట్స్ 50 మంది, 6 నావెల్ క్యాడెట్స్ క్లీనప్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల, రాజీవ్ గాంధీ కళాశాల, ఎస్కేఆర్ఎల్ కళాశాల, బీవీఎం పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రివర్ - బాంక్ క్లీనింగ్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు క్యాడెట్స్ చేసిన సేవలను స్థానికులు కొనియాడారు. కార్యక్రమంలో 6 నావెల్ పీఐ స్టాఫ్, జీసీఐ, కళాశాలల ఎన్సీసీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.




### తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## వృద్ధులకు పరీక్షలు




**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 22 ..** పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవాభావంతో ప్రముఖ కంటి డాక్టర్ డా.హుస్సేన్ అహమ్మద్, ప్రముఖ ఎముకలు, కీళ్ళు, నరముల డాక్టర్లు డా.నిమ్మగడ్డ అచ్యుతరామయ్య, డా.యం.రాజేంద్ర ప్రభృతులు ఇంటికే పరిమితమై, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా మందులు ఇచ్చి, వైద్య సహాయం అందిస్తున్నారు. తణుకు పట్టణం మరియు సమీప గ్రామాల్లో ప్రతీ ఆదివారం ఈ వైద్య సహాయం అందిస్తున్నారు. ఈమేరకు ఈరోజు తణుకు పట్టణమునకు ఆనుకుని ఉన్న పాలంగి గ్రామంలోని వృద్ధురాలైన, రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు కోట రామ ప్రసాద్ తల్లి కోట జయలక్ష్మి (81 సం.లు) ను ప్రముఖ కంటి వైద్యులు డా.హుస్సేన్ అహమ్మద్ తమ సహాయకులతో వచ్చి, ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యాన్ని పరీక్షించి, ఉచితంగా మందులు ఇచ్చి, తగిన వైద్య సలహాలు, సూచనలు చేశారు. ఈ వైద్య పరీక్షలకు ఉపయోగించు నిమిత్తం తణుకు మాజీ శాసనసభ్యుడు చిట్టూరి బాపినీడు విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు చిట్టూరి నరేంద్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు బహూకరించిన వాహనంపై డాక్టర్లు ప్రతీ ఆదివారం వృద్ధులను పరీక్షించడానికి వెళు తున్నారు. మానవత్వం మూర్తీభవించిన డా.హుస్సేన్ అహమ్మద్ కు కోట రామ ప్రసాద్ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈవిధంగా సమాజ సేవకు నడుంకట్టుకున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి కరుణాకర చౌదరి, కార్యవర్గ సభ్యులకు, తమ తల్లి వైద్య పరీక్షకు సహకరించిన కోశాధికారి అర్జి భాస్కరరావు కు కోట రామ ప్రసాద్ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఎన్సిసి గ్రూప్ ఆధ్వర్యంలో

## కోస్ట్ టూ కోర్ సీ టూ స్ట్రీట్ పేరు తో క్లిన్నెస్ డ్రైవ్



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కాకినాడ ఎన్సీసీ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం కోస్ట్ టూ కోర్ - సీ టూ స్ట్రీట్ పేరుతో పెద్ద ఎత్తున క్లీన్‌నెస్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ, కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, కల్నల్ నాయక్, కల్నల్ అనిల్ సింగ్, కల్నల్ హెచ్‌ఎస్ మాణిక్, జీపీ కెప్టెన్ పి. ప్రవీణ్ బాబు తదితరులు హాజరై 600 మంది ఎన్సీసీ క్యాడెట్‌లు వారి తల్లిదండ్రులతో కలిసి తీర ప్రాంతంలోని పరిసరాలను శుభ్రం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పౌరులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడంలో చురుగ్గా పాల్గొనేలా చేయవచ్చున్నారు. ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన సమాజాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు సమిష్టిగా పనిచేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ప్రేరేపిస్తాయని ఆమె తెలిపారు. పరిశుభ్రత పట్ల వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి ఉండడం ద్వారా స్వచ్ఛభారత్ సంకల్పం నెరవేరుతుందన్నారు. తమ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సమాజంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవచ్చని ఆమె తెలిపారు. కాకినాడ గ్రూప్ కమాండర్ కాల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే చర్యల్లో భాగంగా తీర ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో క్యాడెట్‌లు బీచ్ క్లీనింగ్, స్ట్రీట్ శానిటేషన్ వ్యర్థాల సేకరణ కార్య కలాపాలను చేపట్టామన్నారు



## ఫోరం ఫర్ ఆర్‌టిఐ అవగాహన సదస్సు

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కాకినాడ జిల్లా కాకినాడ నందు,ఫోరం ఫర్ ఆర్ టి ఐ కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవు సుబ్బారావు స్వగృహము లో ఆదివారం ఎఫ్ ఆర్ టీ ఐ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి ఫర్టీఫ్ ఆర్ టీ ఐ రాష్ట్ర అధ్యక్షుడు బయ్యా రాజేంద్ర కుమార్ అధ్యక్షత వహించివచ్చే మర్చి మొదటి తేది ఆదివారశీ ఉదయం, రెవిన్యూ అసోసియేషన్ భహ్వనం నందు జరుగబోయే సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సుకు ఆర్ టీ ఐ కార్య కర్తలు అందరూ హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు కాశి బాలయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు,జాతీయ ప్రధాన కార్యదర్శి కామిరెడ్డి లలితా దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగంపై కనీస అవగాహన కలిగి ఉండాలని కోరారు,రాష్ట్ర యూత్ వింగ్ ప్రెసిడెంట్ టీ ఎల్ గణేశ్వరరావు మాట్లాడుతూ చట్టాలు పట్ల యువత మరింత అవగాహన పెంచుకోవాలని అన్నారు. రాష్ట్ర న్యాయవాద విభాగ ఉపాధ్యక్షులు షేక్ ప్రేమ్ నజీర్ మాట్లాడుతూ చట్టాల్ని వినియోగించడంలో అందరూ జాగృతం కావాలని సూచన చేశారు. ఈ సమావేశంలో సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్, వినియోగదారుల రక్షణ చట్టం , విజిల్ బ్లోయర్ యాక్ట్, లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ పై అవగాహన కల్పిస్తారని రేవు సుబ్బారావు తెలియజేశారు. ఈ సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ .కనకం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత మంత్రి సుభాష్

- రూ.71 లక్షలతో పెనుమళ్ళతనుమళ్ళ బీటీ రోడ్డు నిర్మాణం
- 20 ఏళ్ల కల నెరవేర్పు తనుమల్ల సర్పంచ్ పోతుల భవాని



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 22..** దాదాపు 20 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన పెనుమళ్ళతనుమళ్ళ రహదారికి చివరకు మోక్షం లభించింది. రూ.71 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సుభాష్ కృషితో పూర్తయింది. గ్రామ ప్రజల దీర్ఘకాల డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో బిటి రోడ్డు నిర్మాణం పూర్తయింది. ఈ సందర్భంగా సర్పంచ్ పోతుల భవాని మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ రహదారి పూర్తిగా శిధిలమై ప్రయాణానికి సైతం తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొన్నారని వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవనీ విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలు పొందాల్సిన వారు ప్రయాణంలో ఇబ్బందులు పడుతూ వచ్చారు. రహదారి నిర్మాణంతో రెండు గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడనుందనీ ఈ రహదారి సాధనలో గ్రామ సర్పంచ్ పోతుల భవాని , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండవ శ్రీనివాస్ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి, నిరంతరంగా ప్రయత్నాలు చేయడంతో రహదారి నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. దీంతో ఆదివారం తనములలో స్థానిక డిసి వేపకాయల బాబ్జి పెనుమళ్ళ మాజీ సర్పంచ్ వనము వీరబ్రహ్మం పెనుమల్ల సర్పంచ్ పోతుల భవాని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండవల్లి శ్రీనివాస్ గ్రామస్తులు కూటమి నాయకులు కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు.

బీటీ రోడ్డు పూర్తయిన తర్వాత రైతులు తమ పంటలను సులభంగా మార్కెట్‌కు తరలించగలరని, గ్రామ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ప్రజలు మంత్రి సుభాష్ మరియు సర్పంచ్ పోతుల భవాని కి కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి ధ్యేయం గా కూటమి ప్రభుత్వంలో సీసీ రోడ్లు పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు



**కోటనందూరు (మనసులో మాట) ఫిబ్రవరి 22..** తుని నియోజకవర్గం కోటనందూరు మండలం బొద్దవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా గ్రామాభివృద్ధికి ప్రభుత్వ ఏర్పడిన 20 నెలల కాలంలో రెండు దఫాలుగా సుమారు 60 లక్షలు రూపాయలు విడుదల చేశారని తెలిపారు. అనంతరం సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ మరియు కొండయ్య నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో మాగ్రామ అభివృద్ధికి టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు యనమల రామ కృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య రానున్న రోజుల్లో మరింత గ్రామ అభివృద్ధికి సహకరిస్తారని, మా ఊరంతా మీకు రుణపడి ఉంటారని అన్నారు. నాయకులు గడ్డం కొండయ్య నాయుడు, వేగి గోపి, ఆడారి వెంకటరమణ, రాపేట్ సంతోష్, కర్రి గణేష్, వేగి నూకరాజు, గడ్డం సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24న వాక్ ఫర్ యానాంకు వైథిలింగం

**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 22:** పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యుడు వి వైథిలింగం ఈనెల 24న యానాంలో జరిగే వాక్ఫర్ యానాం కార్యక్రమంలో పాల్గొనేందుకు యానాం రానున్నారు. ఆరోజు జరిగే కార్యక్రమంలో మాజీ సీఎం నారాయణసామి, అసెంబ్లీలో సిఎల్పీలీడర్ వైద్యనాథన్, నాయకుడు అనంతరామన్ తదితరులు హాజరవుతున్నారన్నారని ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధాని దినేష్ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే పుదుచ్చేరి వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రను పుదుచ్చేరిలో 30 నియోజకవర్గాల్లోను నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా వాక్ఫర్ యానాం జరుగుతుందన్నారు. దీనిలో ప్రజాసమస్యలను తెలుసుకోవడం, గత కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, భవిష్యత్లో చేసే కార్యక్రమాలు వివరిస్తారన్నారు. ఆరోజు మధ్యాహ్నం 3.30నుంచి రాత్రి 10 గంటల వరకు వాక్ ఫర్ యానాం జరుగుతుంద న్నారు.



# పొనుగుమట్ల అశోక్ కవితకు బహుమతి

**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 22:** ప్రముఖ కవి, పాత్రికేయుడు పొనుగుమట్ల అశోక్ కుమార్ విశాఖపట్నం సహృదయ సాహితి సంస్థ నుంచి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. ఇటీవల ఆ సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీలో అశోక్ రచించిన అక్షర గమనం కవిత ప్రోత్సాహక బహుమతికి ఎంపికైనట్టు అశోక్ తెలిపారు. శుక్రవారం విశాఖపట్నం పౌర గ్రంధాలయంలో జరిగిన ఆ సంస్థ 46వ వార్శికోత్సవంలో శేఖరమంత్రి ప్రభాకర్, ఆచార్య జి.వి.ఎస్.ఎస్.రాజు, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, డాక్టర్ దామెర్ల వెంకట సూర్యారావు లు అశోక్ కు ప్రశంసా పత్రం, మెమెంటో అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారన్నారు. ఆ సంస్థ కార్యదర్శి తదితరులు సభలో పాల్గొన్నారు.

# ఈనెల 23వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు, ఫిబ్రవరి, 22(మనసులో మాట)..** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+వా) సేవలను సోమవారం 23.2.2026 వ తేదీన మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఫిబ్రవరి, 23 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతయాన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయాను కూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

# వాడపల్లి ఆలయం గోవింద నామ స్వరంతో మారు మ్రోగింది



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 22..** కోనసీమ తిరుములుగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం ఆదివారం గోవింద నామస్వరంతో మారు మ్రోగింది . ఆదివారం సెలవు దినం కావడంతో వేకువజాము నుండి బారులు తీరిన భక్తులు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు భక్తులు లకు ఆ సౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. రూ 7, లక్షల30 వేల 951 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

## సేనాపతి కన్నబాబు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

# ప్రతిష్ట సందర్బంగా భారీ అన్నదానం



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ఉన్న అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అధినేత సేనాపతి కన్నబాబు,విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు,కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,ప్రముఖ పారిశ్రామికవేత్తలు గణేశుల రాంబాబు,గణేశుల లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చిన్నబాబు,టిడిపి నాయకులు తూము కుమార్,కాళ్ల వెంకటేష్, కిర్లంపూడి మాజీ సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి,జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇంటెలెక్చ్యువల్ మెంబెర్ వేగి రామకృష్ణ,శరకణం భద్రం,పెంటకోట శ్రీరాములు,దాడి పెద్దబుజ్జి,గౌతు చిన్న,సంగన వెంకటేశ్వరరావు,కిర్లంపూడి,చిల్లంగి ,జగపతినగరం, రాజుపాలెం, రామకృష్ణాపురం తదితర చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కన్నబాబు స్నేహితులు,భక్తులు తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త, అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు, పెద్దలకు,భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# వారం రోజుల్లోగా కోకో గింజల ధరల పాలసీ ప్రకటించకపోతే పోరాటం తప్పదు




**పెదవేగి(విజయరాయి) ఫిబ్రవరి 22 (మనసులో మాట)..** వారం రోజుల్లోగా కోకో గింజల ధరల పాలసీ ప్రకటించి, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధర నిర్ణయించకపోతే కోకో రైతుల పోరాటం తప్పదని, అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర సమావేశం హెచ్చరించింది. కంపెనీలు ఇష్టారాజ్యంగా కోకో గింజల ధరలు తగ్గించడంపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని, స్పష్టమైన ప్రకటన చేయాలని, ధరల నిర్ణయ కమిటీలోకి కోకో రైతుల సంఘం ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ కోకో రైతులు నిరసన వ్యక్తం చేశారు.

ఆదివారం పెదవేగి మండలం విజయరాయి గాంధీ నగర్ లోని సీతారామ కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ ధరలు తగ్గాయనే పేరుతో కిలో కోకో గింజల ధర రూ.400ల నుండి రూ.380 తగ్గించి ఇప్పుడు మరలా రూ. 350 లకు తగ్గించి వేయడం దుర్మార్గమని విమర్శించారు. ధరల నిర్ణయం జరిగే వరకూ ధరలు కంపెనీలు తగ్గించవద్దని ప్రభుత్వం చెప్పినా కంపెనీలు ఏకపక్షంగా ధరలు తగ్గించడం ఏమిటని, ప్రభుత్వం, ఉద్యాన శాఖ అధికారులు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కోకో పంటకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లలో గొప్పగా చెప్పి ఆచరణలో కోకో గింజలు ధరలను కంపెనీలు తగ్గించి వేస్తున్న మాట్లాడకపోవడం తగదన్నారు. కిలో కోకో గింజలకు పెరిగిన పెట్టుబడులు,కౌలు రేట్లు రీత్యా రూ.500ల కంటే తక్కువ ధర ఉంటే రైతులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కోకో ధరల నిర్ణయ కమిటీ లోకి కోకో రైతుల సంఘం ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, కేవలం కంపెనీల ప్రతినిధులతో కమిటీ వేసి చర్చించడం తగదన్నారు. వారం రోజులు లోపుగా ధరల నిర్ణయ కమిటీ సమావేశపరిచి కోకో గింజల ధర నిర్ణయించి రైతులకు న్యాయం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కోకో రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న రైతులు పైన, కొనుగోలు సందర్భంగా ప్రశ్నిస్తున్న రైతుల పైన కంపెనీ కక్ష సాధింపు చేయడం దారుణమని, ఇట్లాంటి పద్ధతి కంపెనీ మానుకోవాలని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీరారెడ్డి మాట్లాడుతూ కోకో కాంక్లేవ్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించిన విధంగా ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయం మాదిరిగా ఫార్ములాతో కోకో గింజల ధర నిర్ణయించాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి...

## - టీడీపీ నేత కుమార్ బాబు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) ఫిబ్రవరి 22..** మండలం అంగర గ్రామంలో శ్రీ రుక్మిణి సమేత, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో ఆలయ ధర్మకర్తల అభినందన సభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ బాబు విచ్చేయగా దుస్సాలువా కప్పి,పూర్ణ కుంభం తో స్వాగతం ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి శ్రీ స్వామి వారిని దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ ప్రాచీన భారత సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకలు మన దేవాలయలు నిలుస్తాయని, వాటిని పరిరక్షణ కు ఆలయ ధర్మకర్తలు పనిచేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ త్రిపురశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ధర్మకర్తల మండలి సభ్యులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇటువంటి ఆలయానికి ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఎన్నిక కావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చైర్మన్ త్రిపుర శెట్టి వెంకటేశ్వరరావు (నాని) అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పుశ్చల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దానేటి రమణ ఉదయ భాస్కర్, కొంపెల్ల రాంబాబు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు

## - అతిథులుగా చింతూరు ఐటీడీఏ పిఓ శుభం నొక్వాల్ - రంపచోడవరం ఓ ఎస్ డి పంకజ్ కుమార్ మీనా



**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 22 :** పోలవరం జిల్లా ఎటపాక మండలం పరిధిలోని నెల్లిపాక గ్రామంలో ఎన్టీఆర్ సేవా సమితి మరియు కేర్ హాస్పిటల్ మలక్ పేట్ బ్రాంచ్ వైద్యుల ఆధ్వర్యంలో తపస్య విద్యా సంస్థల అధినేత ముప్పాళ్ళ శ్రీధర్ సహకారంతో 750 మంది ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్ రంపచోడవరం ఓఎస్డి పంకజ్ కుమార్ మీనా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హైదరాబాదు నుండి వచ్చి ఏజెన్సీ ప్రాంతంలో మెగా వైద్య శిబిరం నిర్వహించడానికి ప్రధాన పాత్ర పోషించిన ఎన్టీఆర్ సేవాసమితి కన్వీనర్ నలజాల శంకర్రావు ని అధికారులు అభినందించారు. ఈ మెగా వైద్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా కార్డియాలజీ న్యూరాలజీ ఆర్థోపెడిక్ గైనకాలజీ విభాగాలకు చెందిన డాక్టర్లు పాల్గొని ఉచితంగా ఈసీజీ 2డి యాకో మరియు మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మరియు ఓఎస్డి ఇటువంటి వైద్య శిబిరాలు ఏజెన్సీలో మరిన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు , తెలుగు యువత జిల్లా మాజీ కార్యదర్శి నల్లజాల శ్రీకాంత్ చౌదరి ఎటపాక మాజీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు తెలుగు యువత అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ నెల్లిపాక సర్పంచ్ కొర్సా భద్రమ్మ యూనిట్ ఇంచార్జ్ ఏలూరు వెంకన్న ఎన్టీఆర్ సేవాసమితి సభ్యులు బాచినేని అనిల్ రాము ముప్పాల చిన్న వెంకన్న రాము నరసింహారావు వెంకటేష్ గుడిమల్ల భద్ర రావు నూకల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతారామస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**ముమ్మిడివరం( మనసులో మాట) ఫిబ్రవరి 21.** ముమ్మిడివరం మండలం కర్రివాని రేవు పంచాయతీ బూరుగుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ శ్రీ సీతారామ స్వామి వారి ఆలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పాల్గొని సీతారామ స్వాముల వారిని దర్శించుకున్నారు. శనివారం వేద పండితులు చేత శ్రీ సీతారామ స్వామివారి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం ఆలయం వద్ద సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తోపాటు నాయకులు, స్థానిక సర్పంచ్ కాశి భాగ్యలక్ష్మి జగపతిరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద ఒక్క జనానికి అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, మాజీ ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, నడిమింటి సూర్య ప్రభాకర్, రేకాడి రాంబాబు, కుంచే వరప్రసాద్, అయినవిల్లి ఒలి బాబా, తో పాటు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## క్రమ శిక్షణకు మారు పేరుగా

# కార్యకర్తలు నిలవాలి

## బీజేపీ జిల్లా ప్రశిక్షణ వర్క్ షాప్ ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తలు క్రమ శిక్షణకు, నిబద్ధతకు మారు పేరుగా ఉండాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. బీజేపీ మండల స్థాయిలో మార్చి 7 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహించబోయే మండల స్థాయి ప్రశిక్షణకు సంబంధించి తూర్పు గోదావరి జిల్లా వర్క్ షాప్ ను క్వారీ మార్కెట్ వద్ద గల బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేసి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దీనిలో మండల స్థాయిలో ప్రశిక్షణ ఏ విధంగా చేపట్టాలి, ఏ అంశాలను శిక్షణలో భాగంగా కార్యకర్తలకు బోధించాలి అనే విషయాలపై వక్తలు వివరించారు. పార్టీలో క్రమశిక్షణ, సామాజిక మాధ్యమాల ఉపయోగం, సైద్ధాంతిక విషయాలపై అవగాహన కల్పిస్తామని పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర సెక్రెటరీ బొమ్ముల దత్తు, నిర్మలా కిషోర్, విజయ్ వాణి, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణ, బేతిరెడ్డి ఆదిత్య, మద్దిపాటి స్వర్ణ రజని, రామకృష్ణంరాజు, శెట్టిపల్లి శివ నాగరాజు, వీర వీరాంజనేయులు, యానాపు యేసు, కురగంటి సతీష్, ఆకుల శ్రీధర్, వివిధ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# యానాంలో టివికె పార్టీ ఆరంగేట్రం

## ఎన్నికల ఇంచార్జి గా తోట...




**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 22:** ప్రముఖ తమిళ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం పార్టీ యానాంలో ఆరంగేట్రం చేసింది. ఆ పార్టీ యానాం ఎన్నికల ఇంఛార్జ్‌గా ప్రముఖ వ్యాపారవేత్త, తోట రాజును నియమిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా తోటరాజు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇన్చార్జిగా నియమించిన అందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తోట రాజు మాట్లాడుతూ ఇప్పటివరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నానని కానీ టీవీకే పార్టీ యానాం ఎన్నికల ఇన్చార్జిగా నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. యానాంలో టీవీకే పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. యానాంలో టీవీకే జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. పుదుచ్చేరిలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టి వి కే పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా యానాం ప్రజల తరఫున పార్టీ అధ్యక్షులు విజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడలి సుబ్రహ్మణ్యం, తోట పెదకాపు, విత్తనాల సత్యనారాయణ, సూరంపూడి శేఖర్, పోతుల శివకృష్ణ, పెసింగి బాబి, బండారు పల్లంరాజు, కర్రీ పేర్రాజు, దండుప్రోలు రామకృష్ణ, ఎన్ భాస్కర్ శ్రీనివాస్, కృష్ణ, బిక్కు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడుగా

# గొంతు రెడ్డి సతీష్

## - అభినందించిన ముద్రగడ గిరిబాబు



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 22..** ఏలేశ్వరం మండలం, లింగంపర్తి గ్రామానికి చెందిన గోంతిరెడ్డి సతీష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులుగా నియమితులైనారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి గిరిబాబు ని సత్కారించి ధన్యవాదాలు తెలియజేశారు. గోంతిరెడ్డి సతీష్ ని ముద్రగడ గిరిబాబు నూతన పదవిలో మరింత ఉత్సాహంతో పని చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భం గా సోషల్ మీడియా మిత్రులతో గిరిబాబు మాట్లాడుతూ టీడీపీ గవర్నమెంట్ చేస్తున్న తప్పుడు ప్రచారాల ను సమర్థవంతంగా తిప్పికొట్టాలి అని సూచించారు. ఎవరి మీద వ్యతిగతం గా దూషణలు గానీ అసభ్య పదజాలం గాని మాట్లాడదు అని అన్నారు. వైసీపీ పార్టీని నియోజకవర్గం లో మరింత బలం గా ముందుకి తీసుకువెళసిన బాధ్యత మీ అందరి పై ఉంది అని అన్నారు. ఇపుడు వరుకు పార్టీ లో ఉన్న సోషల్ మీడియా కార్యకర్తలు అందరిని కలుపుకొని పార్టీ ని ప్రతి గ్రామం లో మరింత బలోపేతం చేసే ప్రయత్నం చేయాలి అని కోరారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ చెప్తున్న మంచి విషయాలు గురించి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి అని సూచించారు.



## ఘనంగా స్కౌట్ దినోత్సవం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** స్థానిక ఎన్ఎస్బీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్కౌట్ దినోత్సవాన్ని నిర్వహించారు. స్కౌట్ ఉపాధ్యాయులు వరహాగిరి కృష్ణ మోహన్ "సర్ రాబర్ట్ బెడన్ పవల్" చిత్ర పటానికి పుష్పమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ మాట్లాడుతూ బాల బాలికలలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించి వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించబడిన ఉద్యమం బాలభట ఉద్యమం (స్కౌట్స్ అండ్ గైడ్స్ )అని, ఈ ఉద్యమంలో బాలుర బృందాలను "స్కౌట్స్", బాలికల బృందాలను "గైడ్స్" అని అంటారని వివరించారు. ఈ ఉద్యమాన్ని సర్ రాబర్ట్ బెడన్ పవల్ 1907 సంవత్సరం దక్షిణాఫ్రికాలో జరిగిన బోయర్ యుద్ధాలలో గాయపడిన వారికి సేవ చేయడానికి ప్రారంభించారని తెలిపారు. సర్ రాబర్ట్ బెడన్ పవల్ 1857 ఫిబ్రవరి 22 న జన్మించారు. కనుక నేడు ఆ మహనీయుని ఆశయాలకు పునరంకితం అవ్వాలని కృష్ణ మోహన్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ సంవత్సరం బెడన్ పావెల్ జయంతిని 'థింకింగ్ డే గా.. అవర్ ఫ్రెండ్షిప్'.. అనే థీమ్ తో ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నరన్నారు.

### ఆరు సంవత్సరాల చిన్నోడు డ్రగ్స్ రహిత సమాజం కోసం

## వినూత్న ప్రచారం



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 22..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో గాంధీ విగ్రహానికి ఖద్దర్ మాల వేసి నివాళులు అర్పించి బాల ఇంద్రజాలికుడు రుషిత్, ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రపంచంలోనే తొలిసారిగా అతి చిన్ని వయసులో కళ్ళపై కరాచీ రవ్వ వేసుకుని కళ్ళ గంతలు కట్టుకుని బైక్ డ్రైవింగ్ ర్యాలీని నిర్వహించాడు. గ్రామంలో పురవీధుల్లో తిరుగుతూ యువత మేలుకో. ఇకనైనా కళ్ళు తెరువు....డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అంటూ ఫిబ్రవరి 23 ప్రపంచ ఇంద్రజాలకుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ ని నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్ అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్ సీత శ్రీకాంత్ తేజశ్రీ లు పాల్గొన్నారు.

### ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు వెల్లువ



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 22..** ఆత్రేయపురంలో వేణుగోపాలస్వామి, రాజరాజేశ్వరి ఆలయాల పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేశారు. ముదునూరి ఫణి వర్మ రూ 1,01,116, ముత్యాల గణేష్,రూ, 1,01,116, పచ్చమట్ల రాజగోపాల్ రాజు కృష్ణవేణి దంపతులు రూ,1,01,116, ఆత్రేయపురం క్షత్రియ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ,1,08,000, ఆలయ చైర్మన్లు వేగేశ్న ప్రసాద్ రాజు, పులవర్తి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజుకు అందజేశారు.

# అమర వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘన నివాళి

### - కలెక్టరేట్ లో ఘనంగా వర్ధంతి కార్యక్రమం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో ఆదివారం ఉదయం అమర వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో తొలి దశలోనే ధైర్య సాహసాలతో పోరాడిన మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. దేశభక్తి, త్యాగం, ధైర్యం వంటి గొప్ప విలువలకు ఆయన జీవితం ప్రతీకగా నిలిచిందన్నారు. నేటి తరాలు ఆయన జీవిత విశేషాలను తెలుసుకుని, దేశ సేవా స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పీ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాహ్వా..వాక్!

### సినీ నటుడు భద్రంతో కలిసి ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల 5 కే వాక్..





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** స్థానిక ఏకేసీ కళాశాల పక్కన ఉన్న ఎన్టీఆర్ పార్క్ ఎదురుగా హ్యాపీ స్ట్రీట్ లో యువత ఉత్సాహంతో ఉరకలేసింది. హుషారుగా గంతులేసింది. ఆడుతూ పాడుతూ..ఆసక్తిగా చూసే వారిని సైతం తమతో కలసి అడుగులు వేసేలా ప్రోత్సహించడంతో ఒకరూ ఒకరుగా పది..ఇరవై..వంద..వందలై గోదావరి కెరటాలు మాదిరిగా ఉరకలేస్తూ నగరంలో స్ఫూర్తి నింపిన కార్యక్రమం '5 కే రన్'. ఆదివారం ఉదయం 50 మంది ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, సినీ హాస్య నటుడు డాక్టర్ భద్రం ఏర్పాటు చేసిన 5 కె వాక్ ఎందరికో స్ఫూర్తినిచ్చింది. ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకూ ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ 5 కే వాక్ లో పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం వాకర్స్ క్లబ్ సభ్యులతో కలసి దాదాపు 500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం చేపట్టి, స్ఫూర్తిని కలిగిస్తున్నందుకు సినీ నటుడు డాక్టర్ భద్రంను అభినందించారు. కొందరు తమలాంటి రాజకీయ నాయకులు తదితర ప్రజానీకం సమయం లేదు అనుకుంటారని, మనసుంటే మార్గం ఉంటుందని, వ్యక్తులు ఖాళీ లేదు అని తమను తాము మోసం చేసుకుంటారన్నారు. తాను కూడా డాక్టర్ భద్రం స్ఫూర్తితో రేపటి నుండి నడక ప్రారంభిస్తానని..నడక ఒక మంచి వ్యాయామం అన్నారు. ఆదిత్య కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు ప్రేరణతో ఆదిత్య వాలంటీర్లతో పాటు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ బీహెచ్వీ రమాదేవి, బేటి విమల, బీ కిరణ్ కుమార్, పోలుకొండ సాయి విశ్రాంత న్యాయమూర్తి విశ్వనాథ్, మాజీ కార్పొరేటర్ పిల్లి నిర్మల, ఆదిత్య ఎన్ఎస్ఎస్ యువ నాయకుడు జీ వినయ్, యశస్విని, శ్రావణి, ఎం హరిప్రియ, యానిమేషన్ కు చెందిన పీ మనోజ్ కుమార్, విష్ణు, సాత్విక్, ఎస్ సాయి మహేష్ కుమార్, పోసి రాము, వినయ్, జగన్, చరణ్, జాహ్నవి, సమీరా అశ్విని, అమృత, మనోజ్, జోసెఫ్, రఫీద్ తదితర వాలంటీర్లు పాల్గొన్నారు. 5 కే రన్ లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లను ప్రిన్సిపాల్స్ సీహెచ్ ఫణికుమార్, ఎస్కేఎన్ రెహమాన్, ఎం చంద్రశేఖర్, డీ రామకృష్ణ, బీ శ్రీరామ్ తదితరులు అభినందించారు.

### కాకినాడ బీచ్ లో పర్యటక పరంగా

# హెలికాప్టర్ సేవలు ప్రారంభం

### - కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 22..** కాకినాడ తీర ప్రాంతాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి ఎప్పుడూ కొనసాగుతుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. శనివారం కాకినాడ స్థానిక బీచ్‌లో ఎస్కేర్ గోకార్టింగ్ ఆధ్వర్యంలో బీచ్ సందర్శకుల కోసం ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కాకినాడ బీచ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. సముద్ర తీర సోయగాలు, విస్తారమైన తీరం, సూర్యోదయం సూర్యాస్తమ యాల అద్భుత దృశ్యాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయని చెప్పారు. హెలికాప్టర్ ప్రయాణం ద్వారా కాకినాడ తీర ప్రాంతం అందాలను ఆకాశం నుంచి వీక్షించే అరుదైన అనుభూతి కలుగుతుందని వివరించారు. పర్యాటక రంగం అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన దిక్సూచి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడం, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందడం, హోటల్ మరియు వినోద రంగాలు విస్తరించడం వంటి ప్రయోజనాలు ఈ తరహా ప్రాజెక్టుల ద్వారా లభిస్తాయని తెలిపారు. కాకినాడను ప్రముఖ పర్యాటక మ్యాప్‌పై నిలిపేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హెలికాప్టర్ ప్రయాణ అనుభూతి పర్యాటకులకు కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. సముద్ర తీరంపై ఎగిరే వేళ, అలల ఆడలాడే అందాలు, నగర విస్తృతి, ప్రకృతి సోయగాలు ఒక్క చూపులో దర్శనమివ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కుటుంబాలతో వచ్చిన సందర్శకులు ఈ వినూత్న సేవను ఆసక్తిగా స్వీకరిస్తున్నారు. ఎస్కేర్ గోకార్టింగ్ నిర్వాహకులు ఆనంద్ మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు పౌర విమానయాన శాఖ నుండి అన్ని అనుమతులు తీసుకుని హెలికాప్టర్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి పర్యాటకుడికి అత్యంత భద్రతా ప్రమాణాలతో సురక్షిత ప్రయాణం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో, కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో ఈ సేవలను అందిస్తున్నామని ఆయన వివరించారు. కాకినాడ తీర ప్రాంతాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లే ఈ హెలికాప్టర్ సేవలు పర్యాటక రంగానికి మరింత ఊతమివ్వనున్నాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# తిరుమల పవిత్రతను దెబ్బతీసిన జగన్‌కు వచ్చే ఎన్నికలలో ఒకే సీటు ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి22:** తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రతపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ఆ వెంకన్న స్వామి వచ్చే ఎన్నికల్లో ఒకే ఒక సీటుకు పరిమితం చేస్తారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఆదివారం అమలాపురం లో తెదెపా కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి వాసంశెట్టి శుభాష్,ప్రభుత్వ విప్పు ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిబాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శుభాష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలన్నారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలను, తిరుమల పవిత్రతను దెబ్బతీసిన తీరును మంత్రి సుభాష్ డార్క్ రూమ్ పాలన చేసిన జగన్ చీకటి రాజకీయాలు మానుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్ పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో విఫలమైన వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్పారు." మాడ వీధుల్లో చెప్పులు వేసుకుని తిరిగి భక్తుల మనో భావాలను దెబ్బ తీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డికి ఈసారి 11 కాదు ఒకటే సీటు మాత్రమే వస్తుందన్నారు. అనంతరం ఎంపి గంటి హరీష్ బాలయోగి మాట్లాడుతూ 151 సీట్ల నుండి 11 సీట్లకు దిగజారినా జగన్ తీరు మారలేదని ఎద్దేవా చేసారు. సాక్షాత్తూ భగవంతుడి ప్రసాదం విషయంలోనూ అబద్ధాలు ఆడుతూ భక్తులను మోసం చేసినఘనత జగన్ మోహన్ రెడ్డిదన్నారు. అనంతరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ వైసీపీ నాయకులు దేవుడిని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ అలిపిరి వద్ద మద్యం బాటిల్స్ పెట్టి అల్లరి చేసిన చరిత్ర కరుణాకర్ రెడ్డి అనుచరులదన్నారు. వీరి అరాచకాలను ఆ వేంకటేశ్వర స్వామే చూసుకుంటాడన్నారు. బిజెపి నాయకులు మోకా సుబ్బారావు అంతర్వేదిలో రథాన్ని తగులు పెట్టించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని మోకా సుబ్బారావు మండిపడ్డారు.
వైసీపీ మానసిక స్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని భక్తులకు క్షమాపణ చెప్పాలని నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, గంధం పల్లంరాజు, , చిక్కాల గణేష్, మోకా ఆనంద సాగర్, చెల్లి అశోక్, జనసేన నాయకులు సుదా చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## యశ్వంత్, యజ్ఞతలను ఆశీర్వదించిన ముద్రగడ

### -సాదరంగా ఆహ్వానించిన శివరామ సుబ్రహ్మణ్యం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 22:** ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం తనయుడు యశ్వంత్, కోడలు యజ్ఞతను మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం ఆశీర్వదించారు. శివరాముడి కుమారుడు యశ్వంత్ వివాహం బెంగుళూరులో అంగరంగ వైభవంగా జరిగిన విషయం విదితమే. కాగా ఆదివారం రాజమహేంద్రవరం మంజీర ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో నూతన దంపతులచే 'శ్రీనివాస కల్యాణం' శాస్త్రోక్తంగా నిర్వహించారు. నగరంలోని రాజకీయ, వ్యాపార తదితర రంగాల ప్రముఖులు తరలివచ్చి ఈ కల్యాణాన్ని తిలకించి కొత్త దంపతులను ఆశీర్వదించారు. శ్రీనివాస కల్యాణానికి హాజరైన ప్రముఖులలో ముద్రగడ, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మల్లాడి కృష్ణారావు, డాక్టర్ గన్ని భాస్కరరావు, డాక్టర్ ఎన్ఎస్ రామరాజు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, జక్కంపూడి విజయలక్ష్మి, జక్కంపూడి రాజా, మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.హాజరైన ప్రతీ ఒక్కరినీ శివరామ సుబ్రహ్మణ్యం స్వయంగా ఎదురెళ్ళి ఆప్యాయంగా ఆహ్వానించి వధూవరుల వద్దకు తీసుకువెళ్ళి నూతన వధూవరులకు పరిచయం చేయడం శివరాముడి సంస్కారాన్ని తెలియజేస్తోందని పలువురు ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం గమనార్హం.



## కరాటే పోటీల్లో సత్తా చాటిన ఉమర్ అలీషా స్కూల్ విద్యార్థులు

### - అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 22..** రామచంద్రపురంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్2026లో కిర్లంపూడి మండలం గెద్దనాపల్లిలో ఉన్న ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని ఆ స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలియజేశారు.కరాటే మాస్టర్ పి బుజ్జి ప్రోత్సాహంతో ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సిహెచ్.దత్త సురేష్,వి.వీరనాగు,ఎ.నరేష్,టి.పూజిత,బి.సుమశ్రీ లు సత్తా చాటినట్లు వారు తెలిపారు.ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందన్నారు. విద్యార్థుల కృషిని అభినందిస్తూ పాఠశాల నూతన యాజమాన్యం ఆకుల నవీన్,శీతల రవి,ఆకుల కృష్ణ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. విద్యార్థుల విజయం పట్ల తల్లితండ్రులు,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేశారు.

## ప్రమాద బాధితుడికి జనసేన నేత జయకృష్ణ ఆర్థిక సాయం



**పిఠాపురం, ( టమనసులో మాట )ఫిబ్రవరి 22:** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన పల్లెవెల ధన సాయి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి సూరిశెట్టి జయకృష్ణ (చేబ్రోలు కృష్ణ) ఆదివారం బాధితుడిని స్వయంగా పరామర్శించారు. ధన సాయి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, తక్షణ సాయంగా తన వంతుగా రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 23 ఫిబ్రవరి 2026



# ఎమ్మెల్యేను కలసి గోడు వెల్లబోసుకున్న వెంకట్రావ్ బాధితులు

### - విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించిన ఎమ్మెల్యే



**పలమనేరు ఫిబ్రవరి 22( మనసులో మాట) :** పలమనేరు శాసనసభ్యుల అమరనాథ రెడ్డిని ఆదివారం సాయంత్రం చీటిల పేరిట నమ్మి మోసపోయిన వెంకట్రావ్ బాధితులు కలసి తమ గోడును వెల్లబోసుకున్నారు. పట్టణానికి చెందిన బంగారు మరియు ఫైనాన్స్ వ్యాపారి వెంకట్రావ్ సుమారు 14 కోట్లకు ఐ.పి దాకలు చేసి పరారైన విషయం తెలిసిందే. దీంతో గత రెండు రోజులుగా పలమనేరు పరిసర ప్రాంతాలకు చెందిన వందల మంది బాధితులు ఆవేదన గురవుతూ అతని ఆచూకి కోసం వెతుకుతున్నారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరై స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో ఉన్నారని తెలుసుకున్న బాధితులు ఆదివారం ఆయన కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. దీనిపై బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి జరిగిన సంఘటనపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకుని పరారీలో ఉన్న వెంకట్రావ్ ను గుర్తించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన డీఎస్పీ ప్రభాకర్ ను ఆదేశించారు. అయితే ఏదో విధంగా తమను ఆదుకోవాలని బాధితులు కన్నీటి పర్యంతం కాగా చట్టానికి అనుగుణంగాచర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతవరకు సమయమనం పాటించాలని బాధితులకు ఆయన సూచించారు. బాధితుల వెంట టిడిపి సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.



## నాగరత్నమ్మకు డాక్టరేట్ ప్రదానం

**పలమనేరు ఫిబ్రవరి 22( మనసులో మాట) :** పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న ఎన్.నాగరత్నమ్మకు కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం పీహెచ్.డీ డాక్టరేట్ ప్రదానం చేసింది. తెలుగు విభాగం ఆచార్యులు బూదాటి వేంకటేశ్వర్లు గారి పర్యవేక్షణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆశావాది ప్రకాశరావుగారి రచనలపై "డాక్టర్ ఆశావాది ప్రకాశరావుగారి సాహితీ వరివస్య"అనే అంశంపై పార్ట్ టైంలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అన్నదాన సత్రం నిర్మాణానికి ఎంవిఆర్ వితరణ





**అనకాపల్లి, ఫిబ్రవరి 22 (మనసు లో మాట)..** ప్రముఖ సామాజిక వేత్త ఎం వి ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు తన ఉదారత ను మరొకసారి చాటుకున్నారు. మండలంలోని సత్యనారాయణపురం కొండపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఆదివారం ఎం వి ఆర్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎం వి ఆర్ కు ఆశీర్వాదం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఎం వి ఆర్ స్పందించి ఉన్నఫలంగా అన్నదాన సత్రం నిర్మాణానికి 5 లక్షల 116 రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ ప్రాంతం ఆత్యాత్మికంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేందుకు తను వంతు సహకారాన్ని అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆలయానికి వచ్చిన ఎంవీఆర్ ను ఆలయ అభివృద్ధికి అడిగిన వెంటనే అధిక మొత్తంలో ఆర్థిక సహకారం అందించిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోయిన రమణ, మోసూరి సత్తిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, కలిమిశెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధికి కృషి

### - మంచి సేవలందించి మన్ననలు పొందాలి - రోగుల సౌకర్యార్థం త్వరలో లిఫ్ట్ ఏర్పాటు
### - సోలార్ వాటర్ హీటింగ్ సిస్టమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్, ఎంపీ దగ్గుమళ్ల



పలమనేరు ఫిబ్రవరి 22 ( మనసులో మాట):పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ రావు సంయుక్తంగా ప్రకటించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆదివారం 6000 లీటర్ల కెపాసిటీతో ఏర్పాటుచేసిన సోలార్ వాటర్ హీటింగ్ సిస్టంను వారు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను వారు పరిశీలించి రోగులకు అక్కడ అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలు బాగున్నాయని వైద్యులు, సిబ్బంది సైతం సేవలు బాగా అందిస్తున్నారని పలువురు కితాబిచ్చారు. తదనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పలమనేరు ఏరియా హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అప్ గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఇక్కడ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రోగులకు అవసరమైన చాలా సౌకర్యాలను కల్పించడం జరిగిందని త్వరలో లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన 6000 లీటర్ల వాటర్ హీటింగ్ సిస్టంతో రోజుకు సుమారు 300 మంది రోగులు వేడి నీళ్లను వినియోగించుకోవచ్చని తెలియజేశారు. అయితే సౌకర్యాలతో పాటు పనిచేసే వైద్యులు, సిబ్బంది మంచి సేవలు అందించినప్పుడే ఆసుపత్రికి మంచి పేరు వస్తుందని ఆ దిశగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని ఎంపీ సూచించారు. తదనంతరం మెరుగైన సేవలు అందించిన వైద్య సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ పద్మాంజలి, ఆస్పత్రి సూపరింటెండేంట్ మమతా రాణి, మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి వైద్యులు సుబ్రహ్మణ్యం, యుగంధర్ లతో పాటు బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, టీడీపీ నాయకులు కుట్టి, ఖాజా,క్రిష్ణ మూర్తి, మదన్,కిరణ్, పర్వీన్, మాభాష, లోకేష్, శ్రీనివాసులు, వెంకటరమణ, నదీమ్ పాల్గొన్నారు.

## పట్ర కులానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**పలమనేరు ఫిబ్రవరి22( మనసులో మాట):** రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది లక్షల పైన జనాభా ఉన్న పట్ర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పట్ర సంఘ నాయకులు పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాద రావును ఆదివారం పలమనేరు ఏరియా ఆసుపత్రిలో కలిసి వినతిపత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పట్ర కులంలోని యువత ఉపాధి పొందుటకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు అండగా నిలవాలని వారు కోరారు. ఈ విషయమై ఇప్పటికే చాలామార్లు సీఎం చంద్రబాబుతో పాటు బీసీ సంక్షేమ శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, ఎంపీ ప్రభుత్వానికి తెలియజేసి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.యు.ఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయుడు, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జల్లా బయప్ప, కదిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యనారాయణ,చిత్తూరు జిల్లాకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎస్. కృష్ణప్ప, జీ.వీ కృష్ణమూర్తి, కే సుబ్రహ్మణ్యం, ఆర్ వెంకటాచలపతి, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 26 నుంచి అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ

### అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ
### ఉద్యమిగా అందరూ జనసేన పార్టీకి భాగస్వామి కావాలి
### అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 20 మందికి ప్రమాద బీమా
### మరియు 9 మందికి ఆస్పత్రి ఖర్చులకు 1.02 కోట్ల రూపాయలు జనసేన బీమా



**అనకాపల్లి, ఫిబ్రవరి 22 (మనసులో మాట):** తొలి దశ సభ్యత్వలు పార్టీ నాయకులు కార్యకర్తలు, వీరమహిళలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చెయ్యాలని మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. అనకాపల్లి రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకులు తో ఏర్పాటు చేసిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26 నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు.
పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో వారిని "ఉద్యమి"గా, జనసైనికుడికి, పార్టీ నాయకులకు మధ్య సమన్వయకర్తగా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, కొత్త రక్తాన్ని పార్టీలోకి తీసుకొచ్చి, సభ్యత్వ నమోదు చేయించే వారిని "సాధక్"గా, జనసేన పార్టీ చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధో సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని "ప్రదాత"గా పిలవాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేసిన వారి ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ "ఎవరైతే పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకుంటున్నారో వారు క్షేత్రస్థాయిలో పని చేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించాలి, పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి అప్పుడే వారు పార్టీలో సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు జనసేన సభ్యత్వం తీసుకుని మరణించిన 20 మందికి ప్రమాద బీమా చెక్కులు 1 కోటి రూపాయలు. అలాగే ఆసుపత్రి ఖర్చులకు 9 మందికి 2,63,000 రూపాయలు, మొత్తం 1,02,63,000 రూపాయలు అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన భీమా అందించడం జరిగిందన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గ్రామస్థాయి మండల స్థాయి వార్డు స్థాయి లలో సాధకులను ఎంపిక చేయడం జరిగిందని, వీరందరూ ప్రధానపాత్ర వహించి ఉత్సాహంగా పాల్గొని అతి ఎక్కువ సభ్యత్వ నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దూలం గోపి, విల్లూరి హరికృష్ణ, మంగా ఈశ్వర్, చదరం నాగేశ్వరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములుకు జన్మదిన శుభాకాంక్షలు

**పలమనేరు ఫిబ్రవరి 22( మనసులో మాట):** మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు కు జన్మదిన శుభాకాంక్షలు కాపు నాయకుడు, డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, బాస్ అధ్యక్షులు రూపేష్, జిల్లేడు అరుణ్ కుమార్, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ సెలవా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటి, జన, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, సన్నీ, లా తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాతృభూమి సేవా సంఘం

### - విటిసి హెల్పింగ్ హేండ్స్ సంస్థ



**అనకాపల్లి, ఫిబ్రవరి 22 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం లో గల ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో ఆదివారం పిల్లలు ఆకలి తీర్చడానికి ఆశ్రమం నిర్వాహకులు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని సంఘం దాతలు సహాయంతో నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు పట్నాయక్ మాట్లాడుతూ దాతల సహకారంతోనే ఆశ్రమం నడుస్తుందని చెప్పారు. ఒక్కో నెల చాలా కష్టం అవుతుందని చెప్పడం జరిగింది. అక్కడ 65 మంది పిల్లకు స్కూల్ కూడా విభిన్న ప్రతిభా వంతులైన ఉపాధ్యాయు లు తోనే ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకూ నిర్వహించడం జరుగుతుందని ఇక్కడ విద్యార్థులు కూడా చాలా మంది వికలాంగులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా మాతృభూమి సేవా సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు అలక రాజు మాట్లాడుతూ ఆకలి అనేవారికి అండగా ఆపద అనేవారికి అన్నగా ఉండాలనే ఉద్యేశంతోనే మాతృభూమి సేవా సంఘం స్థాపించడం జరిగిందన్నారు. ఆశ్రమంలో పిల్లలు, సిబ్బంది కల్పి 85 మంది వరకూ ఉన్నారు. వారికి సుమారు రోజు మూడు పూటల 30 నుంచి 40 కేజీ ల బియ్యం, ఆయిల్, కందిపప్పు లాంటి నిత్యావసరాలు అవసరం అవుతాయని సంఘం సభ్యులు నీలకంఠ ప్రసాద్ ద్వారా మాతృభూమి సేవా సంఘం దృష్టికి రావడంతో మన మాతృభూమి సేవా సంఘం మరియు వి టి సి సంస్థ ద్వారా 365 రోజులు కూడా ఇంటిగ్రెటెడ్ ఆశ్రమ పాఠశాలలో ఎవరు ఆకలితో ఉండకూడదు అని ఆశయంతో అన్నప్రసాదం అందించాలని సత్సంకల్పం తో సంస్థ దాతలు సహాయ సహకారముతో ప్రతి నెలా 10 బస్తాల బియ్యం ( 260 కేజీలు). 2 ఆయిల్ డబ్బులు( 30 కేజీ లు) 10 కేజీల కందిపప్పు దాతలు మాతృభూమి సేవాసంఘం విటిసి హెల్పింగ్ హాండ్స్ విశాఖపట్నం వారి సహాయ సహకారంతో ప్రతి నెల ఇవ్వడం జరుగుతుందని అన్నారు . ఈ సహాయం ప్రతి నెలా ఇలానే కొనసాగుతుంది అని మాతృభూమి సేవాసంఘం ప్రతినిధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు, నీలకంఠ ప్రసాద్, కిల్లాడ బ్రహ్మానందం, రజినీ కుమార్, పడాల సతీష్, అనకాపల్లి అధ్యక్షులు అల్లక రాజు పాల్గొన్నారు.

## తిరుమల పరకామణి చోరీపై మళ్లీ ఎఫ్ఐఆర్..

### చంద్రబాబు కుట్ర - భగ్గుమన్న భూమన

పరకామణి చోరీ కేసు, లడ్డు నెయ్యి కల్తీ అంశాలపైన టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల పరకామణి కేసులో మళ్ళీ ఎఫ్ఐఆర్ వేయడానికి సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని, అందులో వైసిపి నేతలను నిందితులుగా చేర్చడానికి ఒక డిఎస్పికి బాధ్యతలు కూడా ఇచ్చారని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

**పరకామణి చోరీ విషయంలో మరో కుట్ర: భూమన ఫైర్**

రెండు రోజుల్లోనే దీనిపైన మళ్లీ టిటిడితో ఫిర్యాదు చేయించడానికి రెడీ అయ్యారని, ఈ విషయం పైన తనకు సమాచారం ఉందని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన పరకామణి కేసులో ఇప్పటికే విచారణ జరిపి కోర్టుకు నివేదిక సమర్పించిన తర్వాత మళ్లీ ఒక డిఎస్పి స్థాయి అధికారికి విచారణ బాధ్యతలు అప్పగించారని, వారికి కావలసిన విధంగా నివేదిక తయారు చేయించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారన్నారు.

**సుప్రీం నిర్ణయంపైనే చంద్రబాబు ధిక్కారం**

వైసిపి నేతలను టార్గెట్ చేసి సీఎం ఈ తరహా నిర్ణయం తీసుకున్నట్టుగా భూమన తెలిపారు.సుప్రీం ఆదేశాలను ధిక్కరిస్తూ తిరుమల లడ్డు నెయ్యి కల్తీ విషయంలో చంద్రబాబు చేసేది చట్ట విరుద్ధమని ఆరోపించారు. సుప్రీంకోర్టు వేసిన సిట్ విచారణపైన నమ్మకం లేక, ఏకసభ్య కమిషన్ వేశారని చంద్రబాబు తీసుకునే నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సైతం తప్పు పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.